
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
గురువారం 17, అక్టోబర్ 2024 | 16 పేజీలు



# రహదారులకు రూ. 40 కోట్లు మంజూరు



**37.60 కిలోమీటర్ల మేర కొత్త రహదారుల నిర్మాణాలకు గ్రీన్ సిగ్నల్**

**నిధులు మంజూరు చేయించిన మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి**

**హుజూర్‌నగర్ నియోజకవర్గ గ్రామీణ రహదారులకు 25 కోట్లు**

**కోదాడ గ్రామీణ రహదారులకు 15 కోట్లు**

**అభివృద్ధిపై ఉత్తమ్ మార్క్**

ప్రభాతవార్త, సూర్యాపేట : హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గంల పరిధిలోని గ్రామాలలో అంతర్గత రహదారులకు మహర్దశ పట్టింది. దశాబ్దకాలంగా కనీసం మరమ్మత్తులకు కూడా నోచుకొని ప్రాంతాల్లో కొత్తగా రోడ్డు నిర్మాణాలకు రాష్ట్ర నీటిపారుదల మరియు పౌర సరఫరాల శాఖామంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉపక్రమించారు.

2లో...

# దేశంలోనే రాష్ట్రాన్ని ముందుంచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



నిడమనూరు/హాలియా, అక్టోబరు 16, ప్రభాతవార్త: అభివృద్ధి, సంక్షేమంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని ముందుంచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, నల్లగొండ ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు అన్నారు. బుధవారం నిడమనూరు, హాలియా మండలాల్లో నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి అయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గత ప్రభుత్వం హయాంలో దారితప్పిన పాలనను గాడిలో పెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇందులో భాగంగానే రైతులకు రూ. 2 లక్షల లోపు రుణాలను మాఫీ చేసిందన్నారు. ఇప్పటి వరకు 18000 కోట్ల రూపాయలను రైతుల అకౌంట్లలో జమ చేశామని, దీపావళిలోపు తెల్లకార్డులు లేని నాలుగు లక్షల మంది రైతులకు వారి ఖాతాలలో 2 లక్షల రూపాయలకు మించి రుణాలు తీసుకున్న వారికి కూడా రుణమాఫీ చేస్తామని పేర్కొన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా తమ ప్రభుత్వం ఒకే పంట కాలంలో మొత్తం 31 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేస్తున్నామని తెలిపారు.

2 లో..

# నాగార్జునసాగర్ డ్యాం ఎనిమిది గేట్ల ఎత్తివేత



2 లో..

నాగార్జునసాగర్ 16 ప్రభాతవార్త: నాగార్జునసాగర్ జలాశయంకు ఎగువ నుండి నీటి ప్రవాహం పెరుగుతుండడంతో బుధవారం సాయంత్రం ఎనిమిది క్రస్ట్ గేట్లను ఐదు అడుగుల ఎత్తు ఎత్తి 64800 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. నాగార్జునసాగర్ జలాశయం పూర్తి నీటిమట్టం 590 అడుగులు ప్రస్తుత నీటిమట్టం 590 అడుగులు ఉంది.

# ధరణి తిప్పలు తీరేదెప్పుడో ..?

2 లో..

ధరణి

**ఆర్ఎస్ఆర్ తేడా అంటూ అడ్డగోలుగా తిరస్కరణలు**

**లబోదిబోమంటున్న అన్నదాతలు**

భువనగిరి, ప్రభాతవార్త : పాలకులు మారుతున్న అన్నదాతల రాతలు మాత్రం మారడం లేదు. గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూ సమస్యలకు చెక్ పెట్టాలనే మహోన్నత లక్ష్యంతో అక్టోబర్ 19,2020న ధరణి పోర్టల్‌కు ప్రతిష్టాత్మకంగా శ్రీకారం చుట్టింది. ఆశయం ఎంతో మంచిదైనప్పటికి అధికారుల అలసత్వంతో ఐదేండ్లుగా అన్నదాతలను అనేక సమస్యలు పట్టి పీడిస్తూనే ఉన్నాయి. ఇదిలా ఉండగా ... ఆర్ఎస్ఆర్‌లో హెచ్చుతగ్గులు ఉన్నాయంటూ వేలాది రూపాయలు వెచ్చించి భూ సమస్యల పరిష్కారం ధరఖాస్తులు చేసుకున్న అర్జీలను అడ్డగోలుగా తిరస్కరణలకే గురవుతున్నాయే తప్ప పరిష్కారానికి నోచుకోవడం లేదు. ఇటీవల అదికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మార్చి 01 నుంచి 15 వరకు గ్రామాల్లో నెలకొన్న భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే దిశగా అడుగులు వేసి ప్రత్యేక స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఆరు మాసాలు గడిచిపోతున్నా అన్నదాతలు పెట్టుకున్న ధరణి అర్జీలకు ఆశించిన స్థాయిలో పరిష్కారం లభించకపోతుండడంతో జిల్లా వ్యాప్తంగా ప్రతి సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణిలో భూ సమస్యలు పరిష్కరించాలంటూ కలెక్టర్‌ను వేడుకుంటున్నా సమస్యలే కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నాయి.

# దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని ముందుంచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంది

మొదటి పేజీ తరువాయి...

నల్లగొండ జిల్లాలో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ద్వారా జిల్లా అంతటికి సాగునీరు అందిస్తామని తెలిపారు. రాష్ట్రంలో రైతుబంధు, పంటల బీమా, రైతు భరోసా ఇస్తామన్నారు. రైతులు అయిల్‌ఫామ్ తోటలను పెద్ద ఎత్తున సాగు చేయాలని, ఈ సంవత్సరం రాష్ట్రంలో రెండు లక్షల ఎకరాలలో అయిల్‌ఫామ్‌తోటలు వేశారని, 10 లక్షల ఎకరాల వరకు అయిల్‌ఫామ్ తోటలు సాగు చేసే అవకాశం ఉంటుందన్నారు. అయిల్‌ఫామ్ తోటల్లో అంతర పంటలు సాగు చేసే రైతులు లాభాలు పొందవచ్చన్నారు. అంతేగాక ప్రభుత్వం అయిల్‌ఫామ్ తోటలకు ఎకరాకు 50 వేల రూపాయల సబ్సిడీ అందిస్తుందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో ప్రతి జిల్లాలో అయిల్‌ఫామ్ ప్యాక్టరీలు రావాల్సిన అవసరం ఉందని, రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రం అయిల్‌ఫామ్‌లో దేశంలోనే ముందుండాలని మంత్రి అకాంక్షించారు. దేశంలో 70 లక్షల ఎకరాల్లో అయిల్‌ఫామ్ తోటలు పండించేందుకు అవకాశం ఉందని, రైతులందరూ అయిల్‌ఫామ్ తోటలు వేసుకొని లబ్ధిపొందాలని కోరారు.

**150 కోట్ల రూపాయలతో కులమతాలకతీతంగా ఇంటెగ్రేటెడ్ హాస్టళ్లను నిర్మిస్తాం**
**- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి**

కాంగ్రెస్ ప్రభుత్వం 150 కోట్ల రూపాయలతో కులమతాలకతీతంగా ఇంటెగ్రేటెడ్ హాస్టళ్లను నిర్మిస్తున్నామని, 7 లక్షల కోట్ల రూపాయల అప్పులు ఉన్నప్పటికీ ప్రతి నెల మొదటి తేదిన ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం నిడమనూరు మండల కేంద్రంలో నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి అయన హాజరై మాట్లాడారు. రైతులకు సేవ చేసే అవకాశం, అలాగే ప్రభుత్వానికి వారధిగా పని చేసే అవకాశం మార్కెట్ కమిటీలకు ఉంటుందన్నారు. నూతన వ్యవసాయ మార్కెట్‌కి పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. 70 కోట్ల రూపాయలతో ముకుందాపురం– అల్వాల్ రోడ్డుకు వచ్చే వారంలో టెండర్లు పిలవనున్నామని, నల్లగొండ జిల్లాకు అర్అండ్‌బీ శాఖ ద్వారా 516 కోట్లు రోడ్లకు కేటాయించామన్నారు. గతంతో రహదారులను రెన్యువల్ చేసిన పాపాన పోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత అన్ని రోడ్లను రెన్యువల్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఎస్ఎల్‌బీసీని 10 సంవత్సరాలు అపిందని, తాము వచ్చిన తరువాత అన్ని రోడ్లను రెన్యువల్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఎస్ఎల్‌బీసీని 10 సంవత్సరాలు అపిందని, తాము వచ్చిన తర్వాత తిరిగి ఎస్ఎల్‌బీసీ పనులు మొదలు



పెట్టినట్లు తెలిపారు. అదేవిధంగా నల్లగొండ పార్లమెంట్ సభ్యులు రఘువీర్‌రెడ్డి మాట్లాడుతూ నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ రైతులకు మంచి పేరు తీసుక రావాలని, అలాగే సేవ చేయాలని, ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని అన్నారు. మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారా సాగునీరు రావడం, అదేవిధంగా నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ ఏర్పాటు చేయడం శుభపరిణామమన్నారు. జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి మాట్లాడుతూ రైతులు బాగున్నప్పుడే అందరూ బాగుంటారని, అలాంటి రైతు సంక్షేమం కోసం మార్కెట్ కమిటీలు పని చేయడం సంతోషమని అన్నారు. నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీకి అయన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన నాగార్జునసాగర్ శాసన సభ్యులు జయవీర్‌రెడ్డి మాట్లాడుతూ నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ రైతులకు మెరుగైన సేవలు అందించాలని అకాంక్షించారు. నిడమనూరు నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ అంకతి సత్యం, హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి , వైస్ ఛైర్మన్లు బుసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కలసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ రైతులకు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండి సేవలందిస్తామని అన్నారు. అదేవిధంగా మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి మాట్లాడారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొనగా జిల్లా మార్కెటింగ్ అధికారి చాయదేవి నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్, డైరెక్టర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యడవెల్లి రంగశాయిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్‌నాయక్, కాంగ్రెస్ డెలిగేట్ నాయకులు శివమారయ్య, మేరెడ్డి వెంకట్‌బాబు, కొండా కృష్ణవేణి శ్రీనివాసరెడ్డి, మంజుల శ్రీనివాస్, మాజీ మార్కెట్ ఛైర్మన్ నరేందర్, బెల్లి అశోక్, పెరయ్య, మేరెడ్డి వెంకట్‌బాబు, బొల్లం శ్రీనివాస్, చిన్న వీరయ్య, వెంకటరమణ, వీరేశం, మజ్జిగపు వెంకట్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, పేలపూడి బాలకృష్ణ,మాజీ మార్కెట్ ఛైర్మన్ నూకల వెంకట్‌రెడ్డి, కాకునూరి నారాయణగౌడ్, నందికొండ రామేశ్వరి మట్టారెడ్డి, కర్నాటి లింగారెడ్డి, కొండేటి మల్లయ్య, అబ్బిడి కృష్ణారెడ్డి, శాగం పెద్దిరెడ్డి, ఇరిగి పెద్దులు, వెంపటి శ్రీనివాస్, కుందూరు వెంకట్‌రెడ్డి, చింతల చంద్రారెడ్డి, డైరెక్టర్లు గున్నెబోయిన లక్ష్మయ్య, రావులపాటి శంకరయ్య, గౌస్‌బాబా, సజ్జల రఘుపతిరెడ్డి, మొసంగి వెంకటేశ్వర్లు, బొర్ల ఈదయ్య, అంగోతు పాండు, శాగం మంగమ్మ, రమావత్ రాములు, ఊరె వెంకన్న, చిట్టిపోలు యశ్వంత్, వీరమళ్ల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



# ధరణి తిప్పలు తీరేదెప్పుడో ..?

మొదటి పేజీ తరువాయి...

యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో, గుండాల మండలంలో నవాబ్‌పేట రిజర్వాయర్ కాలువల తవ్వకంలో భూములు కోల్పోయిన రైతులకు పరిహారం చెల్లించినప్పటికి నష్టపరిహారం తీసుకున్న భూమికి రెండు దఫాలుగా ధరణి రికార్డుల్లో తొలగింపులకు గురయ్యాయి. ఈ సమస్య గత మూడేండ్లుగా అనేక మంది రైతులను వేటాడుతున్న పరిష్కార మార్గం చూపే నాథుడే కరువయ్యారు. తాము పరిహారం తీసుకుంది కొంత అయితే రెట్టింపు భూమిని (రెండుసార్లు) ఎలా తమ భూమిని తొలగిస్తారంటూ మండల కేంద్రానికి వచ్చే జిల్లా ఉన్నతాధికారులకు మొర పెట్టుకున్నా ప్రయోజనం లేకుండా పోయింది. ఇదిలా ఉండగా ... ధరణి పోర్టల్‌లో జీఎల్ఎం, టీఎం33, మిస్సింగ్ సర్వే నెంబర్‌లు, భూమి హెచ్చుతగ్గుల వివరాలను సరి చేయాలంటూ వేలాది రూపాయలు చెల్లించి మీ సేవా కేంద్రాల ద్వారా అనేక మంది రైతులు గ్రీవెన్స్ ధరకాస్తులను నమోదు చేసుకున్నారు. యేండ్లు గడిచిపోతున్నా సమస్యలను పరిష్కారించకపోవడమే కాకుండా సదరు సర్వే నెంబర్‌లలో ఆర్ఎస్ఆర్ తేడాలు ఉన్నాయంటూ అడ్డగోలుగా తిరస్కరణకు గురి చేస్తుండడంతో అన్నదాతలు నెత్తి, నోరుబాధుకుంటున్నారు. ఇటీవల జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్ఎస్ఆర్‌ను పరిష్కరించేందుకు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని క్షేత్రస్థాయిలో ఉన్న అధికారులకు స్పష్టమైన ఆదేశాలను జారీ చేసినా ధరణి ధరఖాస్తులు మాత్రం అడ్డగోలుగా తిరస్కరణకే గురువుతున్నాయే తప్ప పరిష్కారానికి నోచుకోవడం లేదు. ఇప్పటికైనా సాంకేతిక సమస్యలను అధిగమించి స్థానిక తహసిల్దార్ కార్యాలయాల నుంచి ధరణి గ్రీవెన్స్ సమస్యల పరిష్కారం కోసం పంపించే పైల్స్‌కు అడ్డగోలుగా కొర్రీలు పెట్టి తిరస్కరణ చేయకుండా పరిష్కరించే దిశగా అడుగులు వేస్తే తప్ప భూ సమస్యలు తీరే మార్గాలు గ్రామీణ ప్రాంతాలలో దరిదాపున కనిపించడం లేదు. ప్రధానంగా అడ్డగూడూరు, మోత్కూరు, మోటకొండూర్, ఆత్మకూరు, వలిగొండ, రామన్నపేట, ఆలేరు, బొమ్మలరామారం, భువనగిరి, చౌటుప్పల్, తదితర మండలాల నుంచి ధరణి సమస్యలను పరిష్కరించాలంటూ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణిలో కుప్పలు తెప్పలుగా ధరఖాస్తులు తీసుకుంటున్నా సమస్యలు పరిష్కారానికి నోచుకోవడానికి లేదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భూ సేకరణలో వాస్తవంగా ఎంత భూమి అయితే కోల్పోయి ప్రభుత్వం నుంచి పరిహారం పొందారో సదరు భూములనే తొలగించాలే తప్ప మిగిలిన భూమిని సరిచేసి రైతులకు న్యాయం చేయాలని స్థానిక ప్రజాప్రతినిధులు విజ్ఞప్తి చేస్తున్నారు. ధరణి సమస్యలు పరిష్కారానికి నోచుకోక ఒకవైపు, దశాబ్ధాల కాలం కింద కొనుగోలు చేసి కబ్జా కాస్తులు చేసుకుని జీవనం గడుపుతున్న తమ భూముల రికార్డులను సరి చేయాలని వేలాది రూపాయలు చెల్లించి మీ సేవా కేంద్రాల ద్వారా ధరఖాస్తులు చేసుకున్నా ప్రయోజనం లేకుండా పోతుందని మండల కేంద్రాలకు వచ్చే జిల్లా ఉన్నతాధికారులకు మొర పెట్టుకున్నా తమ సమస్యలకు పరిష్కారం లభించడం లేదని ఆవేదన వెలుబుచుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సాంకేతిక కారణాలను చూపుతూ ధరణి అర్జీలను అడ్డగోలుగా తిరస్కరణ చేయకుండా పరిష్కార మార్గం వైపు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# రహదారులకు రూ. 40 కోట్లు మంజూరు

మొదటి పేజీ తరువాయి...

ఆ రెండు నియోజకవర్గాలలో జరుగుతున్న అభివృద్ధిపై మరోసారి మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి తనదైన ముద్ర వేసుకున్నారు. ఏకంగా 40 కోట్ల నిధులను మంజూరు చేయిస్తూ ప్రభుత్వం నుండి ఉత్తర్వులు జారీ చేయించారు. రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి చేపట్టిన నూతన రహదారుల నిర్మాణంలో భాగంగా జీ.ఓ. నెంబర్ 593, 11 అక్టోబర్ 2024 ప్రకారం విడుదలైన ఉత్తర్వులలో ఆ రెండు నియోజకవర్గాలకు చెందిన గ్రామీణ ప్రాంతాలలో 37.60 కిలోమీటర్ల నూతన రహదారుల నిర్మాణాలు చేపట్టనున్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న హుజూర్‌నగర్ నియోజకవర్గానికి 25 కోట్ల నిధులు మంజూరు కాగా ఉత్తమ్ పద్మావతి ప్రాతినిధ్యం వహిస్తున్న కోదాడ నియోజకవర్గానికి 15 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న హుజుర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని గ్రామీణ ప్రాంతాలలో 23.90 కిలోమీటర్ల మేర అంతర్గత రహదారులు నిర్మించనున్నారు. నియోజకవర్గ పరిధిలోని గడ్డిపల్లి బరెల్ గ్రౌండ్ నుండి బొలిశెట్టి గూడెం మీదుగా కొనాయిగూడెం వరకు 7 కిలోమీటర్ల దూరం నిర్మించనున్న బిటిరోడ్‌కు రూ. 7.20 కోట్లు, గరిడేపల్లి నుండి సీతారాంతండా వరకు 5 కిలోమీటర్లకు గాను రూ. 5.10 కోట్లు, నేరేడుచర్ల మండలం దిర్శించర్ల నుండి ముత్యాలమ్మ కుంట మీదుగా చిట్టివారిగూడెం వరకు 2.90 కిలో మీటర్లకుగాను రూ. 3.20 కోట్లు, మఠంపల్లి మండలం కామాక్షి కుంట తండా నుండి చెన్నాయిపాలెం వరకు 2 కిలోమీటర్లకు గాను రూ. 2.20 కోట్లు అందే మండలం బక్కమంతుల గూడెం నుండి అల్లిపురం వరకు 3 కిలో మీటర్లకు గాను రూ. 3.10 కోట్లు, చౌటుపల్లి మండలం అల్లిపురం వరకు 4 కిలోమీటర్లకు గాను రూ. 4.20 కోట్లు మంజూరు అయియినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. అదేవిధంగా కోదాడ నియోజకవర్గ పరిధిలోని మోతె మండలం నాయకుగఊడెం నుండి విబలాపురం వరకు 3.20 కిలోమీటర్లకు గాను రూ. 3.50 కోట్లు, అందే మండలం అన్నారిగూడెం మట్టి చెట్టు నుండి కరక్కాయలగూడెం వరకు 2 కిలోమీటర్ల దూరానికి గాను రూ. 2.30 కోట్లు నడిగూడెం మండలం వల్లాపురం నుండి కేశవాపురం వరకు 2 కిలోమీటర్లకు గాను రూ. 2.00 కోట్లు నారాయణపురం నుండి కేసిఆర్‌సి పురం వరకు 3.40 కిలోమీటర్లకు గాను రూ. 3.20 కోట్లు, మోతె మండలం నామావరం నుండి సీతానగరం వరకు 4 కిలోమీటర్ల దూరానికి గాను రూ. 4.00 కోట్లు నిధులు మంజూరు అయ్యాయని స్థానిక శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతీ వెల్లడించారు. ఇటీవల కురిసిన భారీ నుండి అతి భారీ వర్షాలకు అంతంత మంత్రాంగ ఉన్న గ్రామీణ అంతర్గత రహదారులు పూర్తిగా దెబ్బతిన్న నేపద్యంలో స్థానిక ప్రజలు, ప్రజా ప్రతినిధులు సంయుక్తంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు కోదాడ శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతి దృష్టికి తీసుకరాగా స్పందించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తనదైన శైలిలో యుద్ధ ప్రాతిపదికన అధికార యంత్రాంగంతో సమీక్షలు నిర్వహించి అంచనాలు రూపొందించి నిధులు మంజూరు చేయించారు. రెండు నియోజకవర్గాలకు చెందిన గ్రామీణ ప్రాంతల అంతర్గత రహదారుల నిర్మాణాలకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డినిధులు మంజూరు చేయించడం పట్ల నియోజకవర్గ వ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి.

# నాగార్జునసాగర్ డ్యాం ఎనిమిది గేట్ల ఎత్తివేత

మొదటి పేజీ తరువాయి...

నాగార్జునసాగర్ జలాశయం నుండి కుడి కాలువ ద్వారా 6253 క్యూసెక్కులు ఎడమ కాలువ ద్వారా 6002 క్యూసెక్కులు ప్రధాన విద్యుత్ కేంద్రం ద్వారా 29907 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బిసి ద్వారా 1800 క్యూసెక్కుల నీటి విడుదల జరుగుతుంది. నాగార్జునసాగర్ జలాశయంకు ఎగువన ఉన్న శ్రీశైలం జలాశయం నుండి 1,08, క్యూసెక్కుల నీరు వస్తుంది.



# సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

: సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా

**బీబీనగర్, అక్టోబర్ 16 ప్రభాతవార్త** నవంబర్ 1న బీబీనగర్ మండల కేంద్రంలోని షాదీఖానాలో నిర్వహించతలపెట్టిన సిపిఎం మండల 8వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా పిలుపునిచ్చారు. బుధవారం బీబీనగర్‌లో పార్టీ కార్యాలయంలో కందాడి దేవేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాలకులు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై అనేక పోరాటాలు నిర్వహించా మన్నారు. ప్రధానంగా మూసీ జల కాలుష్యాన్ని అరికట్టాలని, ప్రత్యామ్నయంగా గోదావరి జలాలు అందించాలని, అనేక పాదయాత్రలు పోరాటాలు నిర్వహించామన్నారు. మండలంలో అన్ని పరిశ్రమల్లో స్థానిక యువతి, యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ఎయిమ్స్‌లో అన్ని రకాల వైద్యం అందించాలని పోరాడామన్నారు. ఇండ్లు, ఇండ్ల స్థలాలు,




మిగులు భూములు పంపిణీ చేయాలన్నారు. డబుల్ బెడ్ ఇండ్ల నిరా ్మణం పూర్తి చేసి ఇండ్లు లేని వారికి పంపిణీ చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు చింతల సుబ్బారెడ్డి, సయ్యద్ ఉమర్, యాదమ్మ తదితరులున్నారు.

## స్కూల్ అసిస్టెంట్ పోస్టులు బిఇడి అభ్యర్థులతో భర్తీ చేయాలి : జక్కి నగేష్

*బీబీనగర్, అక్టోబర్ 16 ప్రభాతవార్త*



జెడిఎస్సీ -2024లో ఉద్యోగ నియామకాల్లో బిఈడి అభ్యర్థులకు అన్యాయం జరిగిందని, రాబోయే డిఎస్సీలో న్యాయం చేయాలని బిఈడి విద్యార్థుల సంఘం జిల్లా అధ్యక్షులు జక్కి నాగేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన స్థానిక తహశీల్దార్ శ్రీధర్‌ను కలిని బిఈడి అభ్యర్థుల సమస్యలతో కూడిన వినతిపత్రంను అందజేసిన తర్వాత మాట్లాడుతూ ఎస్జిటి అభ్యర్థులు స్కూల్ అసిస్టెంట్‌లో ప్రమోషన్లు ఇవ్వడం వల్ల ఎస్ఎం పోస్టులు చాలా తగ్గిపోయాయని, బిఈడి అభ్యర్థులకు మాత్రం ఎస్జిటికి అవకాశం లేదని ఆవేధన వ్యక్తం చేశారు. ప్రధానంగా రెండు శాతం జనాబా లేని వాళ్లకు పది శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు ఇవ్వడం వల్ల ఎక్కువ నష్టం వాటిల్లిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి రిజర్వేషన్ తర్వాత జనరల్ కోటాలో ఈడబ్ల్యూఎస్ వారికి అవకాశం ఇవ్వాల్సి ఉండగా, పూర్తి కోటా పోస్టుల్లో పది శాతం ఇవ్వడం సమంజసం కాదన్నారు. త్వరలో జరుగబోయే గ్రూప్స్ పరీక్షలను ఆపాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఈడి అభ్యరుధలు బద్దం జ్యోతి, సోము మహేష్, దాసరి అజయ్‌కుమార్ తదితరులున్నారు.

## మోడీ సంక్షేమ పథకాలకు విస్తృత ప్రచారం కల్పించాలి : మనోహర్‌రెడ్డి

*సంస్థాన్‌నారాయణపురం, అక్టోబర్ 16 ప్రభాతవార్త*

కేంద్రంలోని మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు విస్తృత ప్రచారం కల్పించి బిజెపి సభ్యత్వ నమోదును పండుగలా చేపట్టాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డి పిలుపు నిచ్చారు. నారాయణపురంలో బిజపి సభ్యత్వ నమోదు కార్య క్రమంలో భాగంగా బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను గాలికి వదిలేసి రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజలు, రైతులను మోసగిస్తుందనప్నారు. బిజెపి సంక్షేమ పథకాలకు విస్తృత ప్రచారం కల్పించి ప్రతి బూత్‌లో 200కు తగ్గకుండా సభ్యులను చేర్పించాలన్నారు. బిజెపి మండల అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్



అధ్యక్షతన జరిగిన సమావేశంలో బచ్చనగోని దేవేందర్, భాస్కర నర్సింహా, జక్కర్తి భిక్షం, సంపతి సుధాకర్‌రెడ్డి, ఉష్కాగుల గిరిబాబు, వెంకటేశం, కొడూరు బీరప్ప, వెలిజాల శ్రీను, బద్దం యాదయ్య, వీరమల్ల జంగయ్య, నర్రినర్సింహా, సుర్విలింగస్వామి, గూడూరు మంజునాధ్‌రెడ్డి తదితరులున్నారు.

## అసంపూర్తిగా మిగిలిపోయిన డ్రైనేజి కాలువను పూర్తి చేయాలని ఆర్డిఓకు వినతి

*చౌటుప్పల్, అక్టోబర్ 16 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని బంగారిగడ్డ రోడ్డు నుంచి తంగడపల్లి రోడ్డుకు వెళ్లే రోడ్డులో సుమారు 250 మీటర్ల దూరంలో ఉన్న డ్రైనేజి నిర్మాణం కోసం గోతులు తీసి విస్మరించారని, వెంటనే పనులు పూర్తి చేసి రాకపోకలను సుగమమం చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ మున్సిపల్ కమిటీ అధ్యక్షులు దాసరి ప్రకాష్ ఆధ్వర్యంలో ఆర్డిఓ శేఖర్‌రెడ్డికి, మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డిలకు వేర్వేరుగా వినతిపత్రాలను అందజేశారు. ఈ రోడ్డులో ప్రభుత్వ ఇంటర్ కళాశాల, ప్రాథమిక పాఠశాల, ఎంఇఓ కార్యాలయం, బిఎస్ఎన్ఎల్ కార్యాలయాలు ఉన్నాయన్నారు. దీంతో ఈ రహదారి గుండా వెళ్లే ప్రతి ఒక్కరు ఇబ్బందులకు గురౌతున్నారని, వెంటనే పనులను పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రావణ్, బండారి విక్రమ్, అంజేందర్, సందీప్, ప్రవీణ్, సాగర్, శివమణి తదితరులున్నారు.

## పండుగ వాతావరణంలో బిజెపి సభ్యత్వ నమోదు చేపట్టాలి : గానం వర్షిత్‌రెడ్డి

*చౌటుప్పల్, అక్టోబర్ 16 ప్రభాతవార్త*

పండుగ వాతావరణంలో బిజెపి సభ్యత్వ నమోదును చేపట్టాలని బిజెపి నల్లగొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డి అన్నారు. బిజెపి సభ్యత్వ నమోదును బుధవారం స్థానిక 30,31,34,35,36,37,38లల్లో ఇంటింటికి తిరుగుతూ సభ్యత్వ నమోదును చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి మరింత వేగవంతంగా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మున్సిపల్ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, దూడల భిక్షం, రామనగోని శంకర్, పోలోజు శ్రీధర్‌బాబు, గుజ్జుల సురేందర్‌రెడ్డి, దాసోజు భిక్షమాచారి, ఆలె చిరంజీవి, ముత్యాల భూపాల్‌రెడ్డి, ఉబ్బు భిక్షపతి, కడారి ఐలయ్య, కానుగు శేఖర్, కంచర్ల వెంకట్‌రెడ్డి, గజం ఆనంద్, ఇటికాల దామోదర్‌రెడ్డి, బత్తుల రాజశేఖర్, గోశిక నరహరి, బడుగు ధనుంజయ్య, బాతరాజు శంకర్ తదితరులున్నారు.



# నేరాలు-దారుణాలు

## 7 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

*నేరేడుచర్ల అక్టోబర్ 16 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మండలం మేడారం గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన 7 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యంను పట్టుకున్నట్లు ఎస్ఐ రవీందర్‌నాయక్ బుధవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. మేడారం గ్రామానికి చెందిన పాలకీర్తి రమణ ఇంటిలో అ క్రమంగా రేషన్ బియ్యం నిల్వ ఉన్నట్లు కొంత మంది ఇచ్చిన సమాచారం మేరకుదాడులు నిర్వహించగా 7 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టుబడినట్లు తెలిపారు. ఈ మేరకు రమణపై కేసు నమోదు చేసి పట్టుబడిన రేషన్ బియ్యంను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## విద్యుత్‌షాక్‌కు గురై వ్యక్తి మృతి

*మిర్యాలగూడ, అక్టోబర్ 16 ప్రభాతవార్త*



విద్యుత్‌షాక్‌కు గురై పరిక గోపయ్య(44) అనే వ్యక్తి బుధవారం మృతి చెందాడు. మిర్యాలగూడ గ్రామీణ ఎస్ఐ పిల్లి లోకేష్ తెలిపిన వివరాల ప్రకారంమిర్యాలగూడ మండలంలోని ఎర్రావులపాడ్ గ్రామానికి చెందిన నామ అరుణ్ తన పొలంలో మోటర్ బాగుచేసేందుకు గోపయ్య అనే వ్యక్తిని పనికి తీసుకెళ్లాడు. విద్యుత్ మరమ్మతుల్లో భాగంగా ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఫీజు వేస్తున్న క్రమంలో గోపయ్య విద్యుత్‌షాక్‌కు గురయ్యాడు. చికిత్స నిమిత్తం మిర్యాలగూడఏరియా అసపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతునికి ఇద్దరు సంతానముండగా భార్య రఘునాథ ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పిల్లి లోకేష్ తెలిపారు.



## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

*తుంగతుర్తి 16 ప్రభాతవార్త*



చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన తూర్పుగూడెం గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు బంధువులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని తూర్పుగూడెం గ్రామానికి చెందిన తాడూరి కృష్ణయ్య(36) సంవత్సరాలు. గ్రామస్తుల వేధింపులకు తట్టుకోలేక మంగళవారం తన వ్యవసాయ క్షేత్రం వద్ద గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చుట్టుపక్కల ఉన్న రైతులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం తెలిపారు. వారు వెంటనే చికిత్స కోసం సూర్యాపేట హాస్పటల్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు తన భర్త మృతి చెందడానికి తూర్పుగూడెం గ్రామానికి చెందిన చిట్యాల రాఘవరెడ్డి, తొట్ల శ్రీనివాస్, కసరబోయిన రేణుక, కన్నెబోయిన అవిలయ్య, చెలగొల్ల వెంకన్న, చలగొల్ల రాములమ్మలు పోలీస్ స్టేషన్‌లో నా భర్తపై అక్రమ కేసు పెట్టారు. దీంతో మనస్థాపానికై గురై సూసైడ్ నోట్ రాసి తన చొక్కా జేబులో పెట్టుకోని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. నా భర్త కృష్ణయ్య చావుకు పైవారే కారణం కాబట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మృతుడి భార్య అనిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నామని ఎస్ఐ ఏడుకొండలు తెలిపారు. మృతునికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. కుటుంబ సభ్యుల రోదనలు పలువురిని కంటతడి పెట్టించాయి.

# కల్లుగీత కార్మిక సంఘం సమావేశం విజయవంతం చేయాలి

కోదాడ టౌన్, ప్రభాతవార్త:



ఈనెల 18న హైదరాబాదులోని సుందరయ్య భవన్ కళాక్షేత్రంలో నిర్వహించనున్న కల్లు గీత కార్మిక సంఘ వార్షికోత్సవాలను విజయవంతం చేయాలని ఆ సంఘ రాష్ట్ర కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు కోరారు. బుధవారం వార్షికోత్సవం పురస్కరించుకొని పోస్టర్లను విడుదల చేసిన అనంతరం ఈ వార్షికోత్సవంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. వృత్తిలో ఉపాధి ఆధునీకరణ అవకాశాలపై రాజకీయ పార్టీలకు అతీతంగా సంఘం ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపట్టి కొన్ని హక్కులను సాధించినట్లు ఆయన తెలిపారు. ప్రధానంగా ట్యాంక్ బండ్‌పై పాపన్న విగ్రహం ఏర్పాటుపై హామీతో పాటు వృత్తి పన్ను రద్దు కాటమయ్య రక్షణ కవచం తదితర అంశాలను సాధించుకున్నట్లు తెలిపారు. సంఘం అభివృద్ధికి ఈ వార్షికోత్సవాల్లో భవిష్యత్తు కార్యాచరణ రూపొందించడం ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.కృష్ణ, జిల్లా అధ్యక్షులు ఎన్.వెంకన్న, నాయకులు కాశయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పీడీఎస్‌యు సమావేశాలను విజయవంతం చేయాలి

కోదాడ టౌన్, ప్రభాతవార్త:

ఈనెల 21న కోదాడ పట్టణంలో 24న హైదరాబాద్‌లో జరగనున్న అర్ధ శతాబ్ద ఉత్సవాలను విజయవంతం చేయాలని పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి చంద్రావు కోరారు. స్థానిక కెఆర్ఆర్ కళాశాలలో బుధవారం నిర్వహించిన పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ.. 50 సంవత్సరాల ప్రయాణంలో విద్యార్థుల సమస్యల పరిష్కారానికి పిడిఎస్‌యు అనేక ఉద్యమాలు చేపట్టిందన్నారు. విద్యారంగ అభివృద్ధితోపాటు సామాజిక అంశాలపై కూడా పిడిఎస్‌యు తన పాత్రను పోషించిందన్నారు. 50 సంవత్సరాల విప్లవ ప్రస్థానంలో సాధించిన హక్కులతో పాటు నేటి పాలకులు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను ఎదుర్కొనేందుకు సమావేశంలో భవిష్యత్తు కార్యాచరణను రూపొందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రీడల్లో యువత రాణించాలి

కోదాడ టౌన్, ప్రభాతవార్త:

యువత వివిధ క్రీడల్లో రాణించాలని డిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మం రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఎస్.కే.నయీం క్రీడాకారులకు సూచించారు. విద్యతోపాటు వివిధ క్రీడల్లో రాణించడం ద్వారా అనేక ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉందన్నారు. యువత చెడు వ్యసనాలకు లోన్ కాకుండా తమకు ఆసక్తిగల క్రీడలలో రాణిస్తూ ఉన్నత స్థాయిలకు చేరుకోవాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. మహేంద్ర యూత్ ఆధ్వర్యంలో కోదాడ నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలకు బుధవారం బహుమతుల ప్రధాన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు.

# విధుల్లో చేరిన నూతన ఉపాధ్యాయులు

నడిగూడెం, అక్టోబర్ 16, ప్రభాతవార్త:



బుధవారం డీఎస్సీ 2024లో నూతనంగా అపాయింట్ అయిన ఎంపీపీఎస్ రామాపురం సాయిరాజ్, ఎంపీపీఎస్ ఈకే ఉపేందర్, ఎంపీపీఎస్ కరివిరాల నాగార్జున, ఎంపీపీఎస్ ఓల్డ్ నడిగూడెంలో అమూల్య, జి.ప.ఉ.పా.నడిగూడెంలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలుగా కల్పనలను మండలంలో నూతనంగా అపాయింట్ చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాజా ఉపేందర్రావు, సీఆర్పీలు గురుస్వామి, గోవర్ధన్, రామారావు, నాగరాజు, రాజశేఖర్, అంజన్ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలి

నడిగూడెం,అక్టోబర్16, ప్రభాతవార్త :

మండల కేంద్రమైన నడిగూడెం ప్రధాన రహదారి నుంచి కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాల వరకు సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టి ఇబ్బందులు తీర్చాలని పలువురు కోరుతున్నారు. సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి 8 మాసాలు గడిచిన నేటికి పనులు ప్రారంభించలేదు. వర్షాకాలంలో గుంతలు పడి బురదమయంగా మారి పాదాచారులు సైతం నడిచి వెళ్ళలేని పరిస్థితి నెలకొంది. అధికారులకు పలు సార్లు విన్నవించినప్పటికి ఫలితం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం ఈ రహదారి గుండా ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, వివిధ కార్యాలయాలకు వెళ్ళే ఉద్యోగులు వచ్చి వెళ్తుంటారు. రోడ్డు అధ్వానంగా ఉండడంతో ఇబ్బందులు పడుతున్నారు. అధికారులకు పలుసార్లు విన్నవించినప్పటికి ఫలితం లేకుండా పోయింది. నిధులు మంజూరు అయినందున నిర్మాణ పనులు ప్రారంభించినందున వెంటనే సీసీ రోడ్డు నిర్మాణం పూర్తి గావించి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

# అంతర్గత రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు

-ఎమ్మెల్యే పద్మావతికి వెల్లువెత్తిన ప్రశంసల పర్వం



**కోదాడ ప్రభాతవార్త:** రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి సంస్థ చేపట్టిన నూతన రహదారుల నిర్మాణంలో భాగంగా కోదాడ నియోజకవర్గం అంతర్గత రోడ్ల నిర్మాణానికై రూ.15కోట్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తెలిపారు. కోదాడ నియోజకవర్గంలోని మోతే మండలం నాయక్ అండ్ గూడెం నుండి విబులాపురం వరకు 3.20 కిలోమీటర్ల నిర్మాణానికి రూ.3.5 కోట్లు అన్నారు. గూడెం మర్రిచెట్టు నుండి కరక్కాయల గూడెం వరకు రెండు కిలోమీటర్లకు రూ.2.30 కోట్లు, నడిగూడెం మండలం కొల్లాపురం నుండి కేశవాపురం వరకు రెండు కిలోమీటర్లకు రెండు కోట్లు నారాయణపురం నుండి రామచంద్రపురం వరకు 3.40 కిలోమీటర్లకు 3.20 కోట్లు, మోతె మండలం నామరం నుండి సీతానగరం వరకు నాలుగు కిలోమీటర్లకు నాలుగు కోట్లు నిధులు మంజూరు అయినట్లు ఆమె తెలిపారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గ్రామీణ అంతర్గత రహదారులు దెబ్బతిన్న నేపథ్యంలో ప్రజలు స్థానిక ప్రజాప్రతినిధులు స్థానిక శాసనసభ్యులుతో పాటు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడంతో మంత్రి ఉత్తం ఈ నిధులను మంజూరు చేసినట్లు తెలిపారు. అంతర్గత రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం పట్ల నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మాధవరంలో చేప పిల్లల పంపిణీ

మునగాల ప్రభాతవార్త:



మండల పరిధిలోని మాధవరం గ్రామ ఊర చెరువులో జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో ఉచిత చేప పిల్లల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా మత్స్య కార్మిక సంఘం చైర్మన్ శీను మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వము మత్స్య శాఖ ఆధ్వర్యంలో మత్స్య సంపద పెంపొందించుకొని గ్రామ మత్స్య సహకార సంఘాల సమైక్య కమిటీలు అభివృద్ధికి తోడ్పడే విధంగా మాధవరం చెరువులో చేప పిల్లలని అందించారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య సహకార సంఘాల సమైక్య చైర్మన్ భైరవైన శ్రీను, జిల్లా అధికారి నాగుల్ నాయక్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కుంటల రమేష్ దీన్ దయాల్, పంచాయతీ కార్యదర్శి అక్షిత తదితరులు పాల్గొన్నారు

# రోడ్ల నిర్మాణానికి నిధులు విడుదల

-హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు

**నడిగూడెం, అక్టోబర్ 16, ప్రభాతవార్త:** మండలంలోని సిరిపురం నుండి కేశవపురం గ్రామానికి రెండు కిలోమీటర్ల మేర అంతర్గత రహదారుల నిర్మాణానికి రెండు కోట్లు నారాయణపురం నుండి కాగిత రామచంద్రపురం వరకు 3.40 కిలోమీటర్ల మేరకు మూడు కోట్ల 20 లక్షలు అంతర్గత రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేసి బుధవారం జీవో విడుదల చేయటం పట్ల మండల వ్యాప్తంగా పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గాలను అభివృద్ధి చేస్తూ తనదైన మార్కును చూపిస్తున్న ఉత్తం దంపతులు తనదైన ముద్ర వేస్తున్నారని, రోడ్లకు నిధుల విడుదల పట్ల ఆయా గ్రామాల ప్రజలకు వాహనదారులు ఇబ్బంది తొలగనున్నాయని ఆయా గ్రామాల ప్రజలు ఉత్తమ్ దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కోదాడ వార్త



# గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు

నడిగూడెం,అక్టోబర్16, ప్రభాతవార్త :



మండలంలో పలు గ్రామాలలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. 544 పశువులకు టీకాలు వేయడం జరిగిందని మండల పశువైద్యాధికారి బీ.అఖిల తెలిపారు. పశువులన్నింటికి గాలికుంటు వ్యాధి రాకుండా ఉండేందుకు టీకాలు వేయించాలన్నారు. నవంబర్ 14 వరకు గ్రామాలలో శిబిరాలను నిర్వహించి పశువులకు టీకాలు వేయనున్నట్లు తెలిపారు. నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం గ్రామాల్లో పశువైద్యశిబిరాలను నిర్వహించి టీకాలు వేస్తామన్నారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి రవికుమార్, సిబ్బంది కరుణాకర్‌రెడ్డి, రాహుల్, వెంకటరమణ, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నిర్మూలనకు యువత కృషి చేయాలి

నడిగూడెం,అక్టోబర్16, ప్రభాతవార్త :



డ్రగ్స్ గంజాయికి అలవాటు పడి యువత బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, మత్తు పదార్థాల నిర్మూలనలో యువత భాగస్వామ్యం కావాలని ఎస్సై అజయ్‌కుమార్ అన్నారు. మండలంలోని త్రిపురవరం ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. విద్యార్థులు డ్రగ్స్, గంజాయి, తదితర హానికరమైన పదార్థాల గురించి అవగాహన పెంపొందించుకుని వాటికి దూరంగా ఉండాలన్నారు. గ్రామాల్లో ప్రజలను చైతన్య పరచాలని అన్నారు. మత్తు పదార్థాలతో జరిగే నష్టాలను అనర్థాలను వివరించాలన్నారు. అన్ని విద్యాసంస్థల్లో యాంటీ డ్రగ్స్ కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనర్సయ్య, కానిస్టేబుల్ వీరబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

కోదాడ ప్రభాతవార్త:

సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్కరు తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్చార్జి వంగవీటి శ్రీనివాసరావు, సూర్యాపేట జిల్లా కోఆర్డినేటర్ గోవింద నవీన్‌లు అన్నారు. బుధవారం పట్టణంలోని ఆ సంఘ కార్యాలయంలో సమాచార హక్కు రక్షణ చట్టం 2005 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సంఘ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి పౌరుడి చేతిలో సమాచార హక్కు చట్టం బ్రహ్మాస్త్రం లాంటిందని, సామాన్యుడికి అధికారులకు మధ్య వారధిగా పనిచేస్తుందని, ప్రతి ఒక్కరూ ఈ చట్టంపై అవగాహన కల్పించుకొని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గోపి, ముత్తయ్య, వికిల్, అమీర్, వీరబాబు, నాగ చారి, నాగార్జున, రామారావు, కోట బాబు, గోపి తదితరులు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



చింతపల్లి,16అక్టోబర్,ప్రభాతవార్త:

చింతపల్లి మండల కేంద్రంలోని శ్రీ శివ సాయి కాటన్ జిన్నింగ్ మిల్ వద్ద మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ హాజరై పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సన్నలకు సైతం 500రూపాయలు బోనస్‌గా ఇస్తుందని తెలిపారు. కనీస మద్దతు ధరతో పత్తిని కొనుగోలు చేయాలని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఆయన పేర్కొన్నారు. రుణమాఫీ కాని రైతులు అధైర్యపడవద్దని సాంకేతిక ఇబ్బంది ఉన్న వారిని వ్యవసాయ శాఖ మంత్రి ,సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి రుణమాఫీ అయ్యేవిదంగా చేస్తామని హామీ ఇచ్చారు. దసరా కానుకగా రైతులు పండించే వరి ధాన్యానికి రూ.500 బోనస్ ఇచ్చామని గుర్తు చేశారు. ప్రతి పక్షాలు అవాకులు, చెవాకులు పేలుతూ రాష్ట్రప్రభుత్వంపై బురదచల్లే ప్రయత్నం చేస్తున్నారని, దీనిని ప్రజానీకం చూస్తున్నారని అన్నారు. మాజి సిఎం ఫాంహౌజ్‌లో కూర్చొని సోషల్ మీడియా వేదికలద్వారా దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ప్రజా ప్రభుత్వంలో సిఎం, మంత్రులు, ఎమ్మెల్యేలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై సమయం కేటాయిస్తున్నారని, వాటి పరిష్కారానికి ప్రజలకోసమే ప్రజాపాలన ప్రజలవద్దకు తీసుకువచ్చిన గొప్ప వ్యక్తి సిఎం అన్నారు. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి, నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్‌ఖాన్, మండల పార్టీ అధ్యక్షులు నాగభూషణం, మాజి ఎంపిపి భవాని పవన్ కుమార్, మాజి జెడ్పీటిసి హరినాయక్, మాజి సర్పంచ్ గిరి, డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్యగౌడ్, పిఎసిఎస్ చైర్మన్ వెంకటయ్య, మార్కెట్ కమిటి సభ్యులు, మండల ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా కేంద్ర గ్రంథాలయానికి మంత్రి పుస్తకాలు పంపిణీ

నల్గొండ, అక్టోంబర్ 16, ప్రభాతవార్త :



నల్లగొండ జిల్లా కేంద్ర గ్రంధాలయానికి బుధవారం ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి గ్రూపు 1, గ్రూపు 2, నెట్, రైల్వే ఉద్యోగాలకు సంబంధించిన పుస్తకాలు అంజేశారు. ఈ కార్యక్రమంలో ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ సీఈఓ యం. గోనారెడ్డి జిల్లా పరిషత్ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి అసిస్టెంట్ లైబ్రేరియన్ కట్టా నాగయ్య పాల్గొన్నారు. గ్రంథాలయానికి పుస్తకాలు అందించినందుకు మంత్రికి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బబి. బాలమ్మ కృతజ్ఞతలు తెలిపారు.

# మలిదిశ ఉద్యమ కారుడు సయ్యద్ సబిహుద్దీన్ మృతి



నివాళులు అర్పించిన మాజీ మంత్రులు

**నల్గొండ, అక్టోంబర్ 16, ప్రభాతవార్త :**అనారోగ్యంతో మరణించిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత ఉద్యమకారుడు సయ్యద్ సబిహుద్దీన్ ఫరీద్ (ఫరీదోద్దిన్) బౌతిక దేహానికి బుధవారం నల్లగొండ లోని ఆయన నివాసంలో మాజీ మంత్రులు పార్టీ నేతలు, ఉద్యమ సహచరులు పూలమాలలు సమర్పించి నివాళులలు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, మహమ్మద్ ఆలీ, నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, నల్గొండ జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ బండ నరేందర్ రెడ్డి అంత్యక్రియలో పాల్గొన్నారు. అనంతరం మాజీ మంత్రులు మాట్లాడుతూ ఫరిదొద్దీన్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో చురుకైనా పాత్ర పోషించి పార్టీ అభివృద్ధికి నిజాయితీగా, నిస్వార్థంగా పనిచేసిన నాయకుడని, ముస్లిం మైనారిటీల సంక్షేమం కొరకు కృషిచేసిన వ్యక్తి అన్నారు. వారి మరణం తమకు తీవ్ర ఆవేదన కలిగించిందని వారి ఆత్మకు శాంతి కలగాలని కోరారు. నివాళులర్పించిన వారిలో రాష్ట్ర కార్యదర్శులు చాడా కిషన్ రెడ్డి, నిరంజన్ వలి, మూజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ చీర పంకజ్ యాదవ్, నాటి ఉద్యమ సహచరలు రాష్ట్ర నాయకులు, గోలి అమరేందర్ రెడ్డి, జవహర్, సింగం రాంమోహన్, పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, కో ఆప్షన్ జమాల్ ఖద్రి, పట్టణ పార్టీ కార్యదర్శి సయ్యద్ జాఫర్, రెగట్టే మాజీ సర్పంచ్ కడారి కృష్ణయ్య, హాసన్ సలీంతో పాటు పలువురు, పార్టీ నేతలు, ఉద్యమ నాయకులు పాల్గొన్నారు.

## విధుల్లోకి చేరిన 15 మంది కొత్త ఉపాధ్యాయులు

చిట్యాల రూరల్, అక్టోబర్ 16, ప్రభాతవార్త :



చిట్యాల మండలంలోని వివిధ మండల పరిషత్ ప్రాథమిక ప్రాథమికోన్నత, జడ్పీ ఉన్నత పాఠశాలల్లో ఇటీవల డిఎస్సీ 2024 ద్వారా ఎంపికైన 15 మంది కొత్త ఉపాధ్యాయులు బుధవారం విధుల్లో చేరారు. విధుల్లో చేరిన కొత్త ఉపాధ్యాయులు బుధవారం విధుల్లో చేరారు. విధుల్లో చేరిన కొత్త ఉపాధ్యాయుల సంబంధిత పత్రాలను చిట్యాల మండల విద్యాశాఖ అధికారి పానుగోతు సైదానాయక్ పరిశీలించి, వారికి కేటాయించిన పాఠశాలకు సంబంధించిన నియామక పత్రాలను అందజేశారు. మండలంలోని చిట్యాల ప్రాథమిక పాఠశాలలో సతీష్, పెద్దకాపర్తి ప్రాథమిక పాఠశాలల్లో భవాని, మంజుల, బోయగుబ్బ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గోపగోని శ్రీనివాసు, చిన్నకాపర్తి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో కూరెళ్ళ సింధు, ఆరెగూడెం, ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో కూరెళ్ళ సింధు, ఆరెగూడెం, ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో గోపగోని ఉజ్వల, వెలిమినేడు ప్రాథమిక పాఠశాలలో అనూష, ఉరుమడ్ల ప్రాథమిక పాఠశాలలో శిరీష, వట్టిమర్తి ప్రాథమిక పాఠశాలలో లోడె సరిత, మౌనిక, తాళ్ళ వెల్లంల ప్రాథమిక పాఠశాలలో ఏ. మౌనిక, శివనేనిగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపేందర్ వెలిమినేడు ఉన్నత పాఠశాలలో కె. శంకర్, ఏపూరు ఉన్నత పాఠశాలలో కె. లీలావతి, చిట్యాల ఉన్నత పాఠశాలలో ఎం. సౌమ్య బాధ్యతలు స్వీకరించారు. రిజిష్టర్లలో సంతకాలు చేసి విధుల్లో నిమగ్నమయ్యారు. విధుల్లో చేరిన నూతన ఉపాధ్యాయులకు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు స్వాగతం పలికారు.

## ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల మహిళలకు రక్షణ కరువైంది



**దేవరకొండ,16అక్టోబర్,ప్రభాతవార్త:** ప్రభుత్వాలు మహిళల రక్షణ కోసం ప్రత్యేక చట్టాలు తీసుకువచ్చి వాటిని సరైన రీతిలో అమలు చేయకుండా నిర్లక్ష్యం వహించడం కారణంగా మహిళలపై దాడులు జరుగుతున్నాయని మహిళా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు నిమ్మల పద్మ, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్యలు ఆవేధన వ్యక్తం చేశారు. బుధవారం పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో తోట రమణ అధ్యక్షతన జరిగిన మహాసభలో వారు మాట్లాడారు. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్స రాలు దాటినా నేటికీ మహిళలకు రక్షణ కరువైందని మండిపడ్డారు. మహిళలు అర్ధరాత్రి ఒంటరిగా ప్రయాణించినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లు అని భారత రాజ్యాంగంలో మహిళలకు ప్రత్యేక చట్టాలు తీసుకువచ్చిన రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కన్న కలలను నాటి నుండి నేటి వరకు దేశాన్ని పరిపాలిస్తున్న పాలక ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల విఫలమైందని దుయ్యబట్టారు. అనంతరం మహిళా సంఘం దేవరకొండ మండల కమిటీని 11మంది సభ్యులతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షురాలుగా తోట రమణ, ఉపాధ్యక్షులుగా లింగంపల్లి అనిత, ప్రధాన కార్యదర్శిగా పాతనబోయిన జ్యోతి, సహాయ కార్యదర్శిగా సోమిడి అలివేలు, కోశాధికారిగా సుకోజి ధనలక్ష్మి, కమిటి సభ్యులుగా తంగిరాల సైదమ్మ, రేణుక, అంజమ్మ, వినోద, ధనలక్ష్మి, సుధ, రేణుకలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మహాసభలో ప్రజా సంఘాల నాయకులు ఒడపల్లి యాదగిరి, బిజిలి లింగయ్య, ఎండి రహీం, ఎండి షేక్ ఇక్బాల్ వలి, తదితరులు పాల్గొన్నారు.

## ఎర్ర రవి ఆశయ సాధనకోసం పోరాడాలి

...మురళీ కృష్ణ



**చింతపల్లి,16అక్టోబర్,ప్రభాతవార్త:** కామ్రేడ్ ఎర్ర రవి ఆశయాల సాధనకోసం పోరాడాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీ కృష్ణ అన్నారు. ఏఐఎస్ఎఫ్ఐ మాజి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర రవి 10వ వర్ధంతి సందర్భంగా బుధవారం చింతపల్లి మండల కేంద్రంలో ఆయన స్థూపానికి విద్యార్థి నాయకులు పూలమాలలు వేసి సంతాపం తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మురళీకృష్ణ హాజరై మాట్లాడుతూ రవి విద్యార్థుల హక్కులకోసం మండల కేంద్రంలో జూనియర్ కళాశాల సాధనకోసం ఉధ్యమాలు చేశారని, ప్రభుత్వ హాస్టల్స్, పాఠశాలల సమస్యలకోసం అనేక పోరాటాలు నిర్వహించారని ,ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకోసం నిర్వహించిన పోరాటంలో ఆయన చరకుగా పాల్గొన్నారని కొనియాడారు. కామ్రేడ్ రవి లేని లోటు ప్రజలకు తీరనిదని, ఆయన ఆశయాల కోసం మరిన్ని ఉధ్యమాలు నిర్వహిస్తూ ముందుకు వెళతామని అన్నారు. విద్యార్థులు తమ హకనఉక్కలకోసం ఉధ్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థుల సమస్యలు పట్టించుకోకుండా నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్నాయని విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి అభివృద్ధికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజ్ రియంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎర్ర చిన్న, నల్ల సతీష్, అశోక్, మనోహర్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలి

...తూళ్ల వీరేందర్‌గౌడ్

**చింతపల్లి,16అక్టోబర్,ప్రభాతవార్త:** బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ల వీరేందర్ గౌడ్ అన్నారు.చింతపల్లి మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్ అధ్యక్షతన బుధవారం ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.కార్యక్రమానికి వీరేందర్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ భూస్థాపితం అయిందని, కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో పూర్తిగా వ్యతిరేకత వచ్చేసిందన్నారు. మండలంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతంగా ప్రతి కార్యకర్త 100 సభ్యత్వాలు చేయించాలన్నారు.భవిష్యత్తులో పార్టీ బాధ్యతలు స్వీకరించాలన్నా,ప్రజా ప్రతినిధిగా పార్టీ బిఫాం పొందాలన్నా సొంత ఐడి లింకుపై 100 సభ్యత్వాలు చేయిస్తూ ప్రజల్లోకి వెళ్లాలని, ఇంటింటికి తిరిగి ప్రతి ఒక్కరినీ బిజెపి కుటుంబంలో చేర్చాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లాలు నాయక్,జిల్లా ప్రధాన కార్యదర్శి చేనమోని రాములు, పోలేపల్లి మాజీ సర్పంచ్ కసోజు



బ్రహ్మచారి,బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు సముద్రాల నగేష్, బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొడ్డటి మధు,ఓబిసి జిల్లా కార్యదర్శి వెన్న శేఖర్,మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మహ్మద్ జాంగిర్‌బాయ్, మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు మహేష్‌గౌడ్,బిజెవైఎం మండల ప్రధాన కార్యదర్శి గజ్జె అభినవ్ గౌడ్, రాజు నిలా కార్తీక్ ,గంగళ వెంకటయ్య,పలకూర్ల రాజు,శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.




## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి

మునుగోడు,16అక్టోబర్,ప్రభాతవార్త:



మండల కేంద్రానికి చెందిన పలువురు లబ్ధిదారులకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కార్యాలయంలో సిఎంఆర్ఎఫ్ చెక్కులను బుధవారం మండల పార్టీ అధ్యక్షులు బీమనపల్లి సైదులుతోకలిసి యువజన కాంగ్రెస్ పార్టీ నల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షులు పాల్వాయి జితేందర్‌రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పాటు పడుతోందని అన్నారు.లక్షలు ఖర్చు చేసి కార్పోరేట్ వైద్యశాలల్లో చికిత్స చేయించుకోలేనివారికి సిఎంఆర్ఎఫ్ పథకం కొండంత అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు, మాజీ ఎంపిటిసి పందుల భాస్కర్, మండల నాయకులు చెరుపల్లి వెంకన్న,సాగర్ల లింగస్వామి, ఉడత సత్యనారాయణ, పోలె రాజు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో విద్యకు స్వర్ణయుగం



..ఎన్ఎస్‌యుఐ

**మునుగోడు,16అక్టోబర్,ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ విద్యకు స్వర్ణయుగంగా శ్రీకారం చుట్టిందని ఎన్ఎస్‌యుఐ నాయకులు సోమగోని నవీన్ గౌడ్ అన్నారు. బుధవారం మునుగోడు ఎన్ఎస్‌యుఐ కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో పాఠశాల విద్యకు స్వర్ణయుగం పట్టబోతుందని అన్నారు.గత ప్రభుత్వం మునుగోడును అన్ని రంగాల్లో ధ్వంసం చేస్తే ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం విద్య,వైద్యానికి పెద్ద పీట వేస్తుందని కొనియాడారు.100 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల మునుగోడు నియోజకవర్గానికి రావడానికి కృషి చేయడంతోపాటు విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నేరుగా పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రజా ప్రతినిధులు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.ఎమ్మెల్యేకు విద్యావ్యవస్థపై అవగాహన, విద్యార్థులపై ఉన్న ప్రేమే విద్యా వ్యవస్థ అభివృద్ధికి కృషి చేస్తుందని, ఆయనను విద్యాశాఖ మంత్రిగా నియమిస్తే ఈ రాష్ట్రం, మునుగోడు నియోజక వర్గం అంతా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అత్యాధునిక టెక్నాలజీతో చదువు అందించడమే ధ్యేయంగా కాంగ్రెస్ అడుగులు వేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ నాయకులు నకిరేకంటి సాయికుమార్,పిట్టల అభినయ్, సోమగోని మహేష్,రావుల దిలీప్, ఉప్పునూతల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి గౌరవప్రదమైనది

...ఎంఈవో అంజయ్య



**చింతపల్లి,16అక్టోబర్,ప్రభాతవార్త:** సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైనదని ఎంఈవో నీరుడు అంజయ్య అన్నారు.నూతనంగా విధుల్లో చేరుతున్న డిఎస్సీ -2024 ఉపాధ్యాయులకు బుధవారం ఆయన నియామక పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ మండలంలోని పాఠశాలల అభివృద్ధికి పాటు పడాలని , విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని వారికి సూచించారు.మండలానికి 16మంది ఉపాధ్యాయులు నియమించబడినట్లు తెలిపారు.

## డిఎల్‌పివో విచారణ

చండూరు,16అక్టోబర్,ప్రభాతవార్త:



మండల పరిషత్ కార్యాలయంలో డిఎల్పీవో వెంకటేశం బుధవారం చండూరు మున్సి పాలిటీలో మున్సిపాలిటీ కాకముందుకు 2018కి ముందు గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పని చేసిన అంబటి సైదులు,ఎండి షఫీని చండూరు గ్రామానికి సంబంధించిన అక్రమ రిజిస్ట్రేషన్‌పై వివరణ కోరగా, అందుకు సంబంధించిన రికార్డులు తమ వద్ద లేవని ,తమకంటే ముందు పని చేసిన కార్యదర్శులను పిలిపించి విచారణ చేయాలని తెలిపారు.పంచాయతీ కార్యదర్శిగా పని చేసిన సమయాల్లోనే గ్రామ పంచాయతీ రికార్డులను పై అధికారులకు అందజేశామని వివరణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కట్ట భిక్షం తదితరులు ఉన్నారు.

## నేడు కొనుగోళ్లు ప్రారంభించనున్న ఎమ్మెల్యే వీరేశం

కట్టంగూర్,అక్టోబర్ 16,ప్రభాతవార్త



మండలంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలను గురువారం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ప్రారంభించనున్నట్లు కట్టంగూర్ ఎపిఎం కస్తూరాజు సైదులు బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.ఈమేరకు ఆయన అందించిన వివరాల ప్రకారం నకిరేకల్ వేముల వీరేశం గురువారం ఉదయం తొలుత మండలంలోని అయిటిపాములలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తారని,అనంతరం కురుమర్తి, చెర్వుఅన్నారంలలోని కేంద్రాలను ప్రారంభిస్తారన్నారు. కావున ఈకార్యక్రమాన్ని మండలంలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## చిన్నారులను ఆశీర్వదించిన మాజీ జడ్పీటిసి మాద

**కట్టంగూర్,అక్టోబర్ 16,ప్రభాతవార్త** మండలంలోని పామన్‌గుండ్లకు చెందిన మాజీ సర్పంచి కొర్వి యాదగిరి చిన్నారులను బుధవారం కట్టంగూర్ మాజీ జడ్పీటిసి మాద యాదగిరి ఆశీర్వదించారు.ఈకార్యక్రమంలో మాజీ ఎంపిపిలు రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్,కొంద లింగస్వామిగౌడ్,మాజీ సర్పంచి పులిగిల్ల అంజయ్య,కనుకుల జాన్‌రెడ్డి,మిట్టపల్లి శివశంకర్, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు రెడ్డిపల్లి వీరస్వామి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బండారు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



## దైద రవీందర్ పరామర్శ

చిట్యాల,అక్టోబర్ 16,ప్రభాతవార్త



సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు సోదరి రంగమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు దైద రవీందర్ రంగమ్మ మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీతారాములు ను పరామర్శించారు. పాల శివ తదితులున్నారు.

## అండాలు విగ్రహావిష్కరణ నివాళులర్పించిన నాయకులు

చిట్యాల రూరల్, అక్టోబర్ 16, ప్రభాతవార్త :

చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన డీసీసీ మాజీ కార్యదర్శి, దేవాలయ మాజీ ఛైర్మన్ బత్తుల సత్తయ్య గౌడ్ సతీమణి, టీపీసీసీ ప్రచార కమిటీ సభ్యుడు బత్తుల మల్లేష్ గౌడ్ మాతృమూర్తి బత్తుల అండాలు గతేడాది అక్టోబర్ 16న అనారోగ్యంతో మృతి చెందింది. బుధవారం అండాలు ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆమె ఇంటి సమీపంలో కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన విగ్రహాన్ని వారు తమ బంధువులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు దైద రవీందర్ హాజరై అండాలు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో నాయకులు కందిమళ్ల శిశుపాల్ రెడ్డి, గార్లపాటి రవీందర్ రెడ్డి, కందిమల్ల జైపాల్ రెడ్డి, ఏదుళ్ల అజిత్ రెడ్డి, మునుకుంట్ల నవీన్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేదకు అండగా నిలిచిన నాయకుడు

### ఆపదలో ఆదుకుని ఆసరాగా నిలిచిన భూపాల్ రెడ్డి



**నార్కట్‌పల్లి, అక్టోబర్ 16 ప్రభాతవార్త** మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామ మాజి ఉపసర్పంచ్ జిల్లా నాయకులు వడ్డె భూపాల్ రెడ్డి పట్ల శివకుమార్ (బన్నీ ) అనే యువకుడు ఇటీవలి రోడ్డు ప్రమాదంలో గాయపడి నల్లగొండ లోని ఒక ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆర్ధికంగా ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న వెంటనే సహృదయంతో స ్పందించి వెంటనే ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం లక్ష రూపాయలను అందజేశారు.ఆర్థికంగా ఖర్చులు భరించలేని పరిస్థితిని చూసి మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం స్థానిక శాసన సభ్యులు వేముల వీరేశం, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిల సహకారంతో హైద్రాబాదులోని నిమ్స్ ఆస్పత్రిలోని న్యూరాలజీ డిపార్ట మెంటులో చికిత్సకు ఏర్పాట్లు చేయించారు, అవసరమైన ఆర్థిక సహాయ సహకారాలను అందజేయడంతో పాటు మంత్రి ,ఎమ్మెల్యేల సహకారంతో ఎల్ఓసి కూడా ఇప్పించేందుకు కృషి చేస్తానని తెలిపి వారి కుటుంబానికి ఆసరాగా నిలిచి తన మానవత్వాన్ని చాటుకున్నారు. అంతేకాకుండా గ్రమానికి చెందిన సిరిపంగి రేణుక మరియు శివ కుటుంబాల మధ్య తగాదాలను న్యాయంగా పరిష్కరించి ఎటువంటి భేదాభిప్రాయాలు లేకుండా కలిసి మెలిసి ఉండేందుకు సహకరించిన భూపాల్ రెడ్డి ఉదార స్వభావాన్ని చూసి ప్రజలు ఆయన అభిమానం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.తమకు ఎల్లవేళలా అందుబాటులో ఉండే మంచి నాయకుడని కీర్తించారు.




## ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 16 ప్రభాతవార్త*


గ్రామీణ మరియు చిన్న మధ్య తరగతి పట్టణాల్లో అతి చిన్న , చిన్న మధ్య తరగతి (ఎమ్ఎస్ఎమ్ఇ), కుటీర పరిశ్రమల ప్రోత్సాహం కోసం మరియు గ్రామీణ ప్రాంతాల్లో ఉద్యోగ ఉపాధి అవకాశాలను ప్రోత్సహింజడం కోసం కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ప్రధాన మంత్రి ఎంప్లాయ్ మెంటు జనరేషన్ ప్రోగ్రామ్ (పిఎమ్ఇజిపి) సహకారంతో ఎలయన్స్ ఫౌండేషన్ నిర్వహణలో ఆర్హులైన చిన్న మధ్య తరగతి వ్యాపారస్థులకు ఔత్సాహికులకు 35 శాతం సబ్సిడీతో లక్ష రూపాయల వరకు లోన్లు అందించబడుతున్నాయని, వీటిని సద్వినియోగ పరుచు కోవాలని చెర్వుగట్టు మాజి సర్పంచ్ మల్గ బాలకృష్ణ అన్నారు.బుధవారం కార్యక్రమానికి సంబంధించి ఆహ్వాన పత్రికను ఆయన ఆవిష్కరించి




మాట్లాడారు.చెర్వుగట్టు గ్రామ పంచాయితీ వద్ద ఏర్పాటు చేయనున్న కార్యక్రమంలో నిరుపేద, మధ్య తరగతి కి చెందిన ఔత్సాహికులు పాల్గొని లబ్ధి పొందాలని కోరారు.మరిన్ని వివరాలకు కార్యక్రమ పిఎమ్ఇజిపి మండల సేవా అధికారి సంగీత్‌ను 7659874297పై సంప్రదించాలని కోరారు.

## నూతన వధువరులను ఆశీర్వదించిన మున్సిపల్ చైర్మెన్ చౌగోని రజిత శ్రీనివాస్‌గౌడ్

*నకిరేకల్ 16 ప్రభాతవార్త*



హైదరాబాద్-సాగర్ రోడ్ విఎంఆర్ ఫంక్షన్‌హాల్‌లో నకిరేకల్ మాజీ మున్సిపల్ కమిషనర్ బాలాజీ కుమార్తె వివాహ కార్యక్రమానికి నకిరేకల్ మున్సిపల్ చైర్మెన్ చౌగోని రజిత శ్రీనివాస్ నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ పట్టణ 4వ వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్. పన్నాల పావని శ్రీనివాస్‌రెడ్డి, చౌగోని అఖిల లక్ష్మణ్ మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాట్‌మింటన్ జట్ల ఎంపిక

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 16 ప్రభాతవార్త*

సౌత్ జోన్‌లో జరగబోవు అంతర విశ్వవిద్యాలయాల పురుషుల బ్యాట మింటన్ పోటీలకు ఎంజియుకు ప్రాతినిధ్యం వహించబోయే క్రీడాకారుల జట్లను విశ్వవిద్యాలయ ఇండోర్ స్టేడియంలో నేడు ఎంపిక చేయనున్నట్లు ఎంజియు స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ డా॥హరీష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.17 నుండి 25 సంవత్సరాల లోపు బోనఫైడ్ విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనేందుకు అర్హులని ఆయన తెలిపారు.

## ఆలయ అభివృద్ధికి సహకారం

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 16 ప్రభాతవార్త*



మండలంలోని చిన్న నారాయణ పురం శివారులోని గుట్టపై వెలసిన స్వయంభువు శ్రీ ముద్దా శంభులింగేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి సహకరించి స్వామి వారి ఆశస్సులను పొందాలని ఆలయ అభివద్ధి కమిటి సభ్యులు కోరారు. బుధవారం మండలంలోని కొండపాక గూడెం గ్రామాని కి చెందిన దాసరి శివ యాదవ్ అపర్ణ దంపతులు ఆలయంలో స్వామి వారిని దర్శించి ఆలయ అభివృద్ధి కొరకు విరాళాన్ని అందజేశారు.ఈ సందర్భంగా అర్చకులు బైరోజు సైదాచార్యులు స్వామి వారి సమక్షంలో ప్రత్యేక పూజార్చనలు నిర్వహించి వేదాశీస్సులు అందించారు.కమిటి సభ్యులు ఆయనకు ఘన సన్మానం చేశారు.కార్యక్రమంలో కమిటి సభ్యులు శిగ విష్ణు గౌడ్, కుందూరి మోహన్ రెడ్డి, వేముల సత్తయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేణుగోపాల స్వామి వార్షిక కళ్యాణ మహోత్సవాలు ప్రారంభం

*చిట్యాల రూరల్, అక్టోబర్ 16, ప్రభాతవార్త :*



చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ 17వ వార్షిక కళ్యాణ మహోత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభ మయ్యాయి. ఆలయ అర్చకులు అక్కినేపల్లి భీష్మాచారితో పాటు పలువురు పురోహితుల ఆధ్వర్యంలో స్వామివారికి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. మొదటి రోజు శ్రీ విశ్వకేరాధన, స్వస్తి పుణ్యాహవాచనం, రక్షాబంధనం, అఖండ జ్యోతిస్థాపన, హోమము నవ కళశాభిషేకం, అలంకార దివ్య దర్శనం, మాద్యాహ్నిక ఆరాధనతో పాటు ప్రత్యేకంగా ఆంజనేయస్వామికి అధిషేకం, సింధూర లేపనం, ఆకుపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఆలయ ఛైర్మన్ నర్ర మోహన్ రెడ్డి వినోదమ్మ, దామనూరి రమేష్, తులసి, లెంకల పాపిరెడ్డి భారతమ్మ దంపతులు, గుత్తా శ్రీధర్ రెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. 17వ తేదీ గురువారం రోజున నిత్య పూజలు శ్రీ కృష్ణ యాగం, పూర్ణాహుతి, స్వామివారి తిరుకళ్యాణ మహోత్సవం, వడిబియ్యం పోసే కార్యక్రమంతో పాటు భక్తులకు అన్న సంతర్పణ నిర్వహించనున్నట్లు తెలిపారు.

## విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న దైద రవిందర్

*నకిరేకల్ 16 ప్రభాతవార్త*



నకిరేకల్ మండలం తాటికల్ గ్రామంలో ముదిరాజ్ కులస్థులు ఆరాధ్య దైవమైన శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి అతిథిగా హాజరై ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు దైద రవిందర్. శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామ ప్రజలతో పాటు నకిరేకల్ నియోజకవర్గ ప్రజలంతా ఆయురారోగ్యాలతో జీవించాలని కోరారు. ఆలయ అభివృద్ధికి తన వంతుగా పదివేల నూట పదహార్లు(10016)సాయంగా అందజేశారు.

## లింగయ్య మృతి పట్ల సంతాపం తెలిపిన నాయకులు

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 16 ప్రభాతవార్త*



నార్కట్‌పల్లి పట్టణానికి చెందిన నడింపల్లి లింగయ్య అనారోగ్యంతో అకాల మరణం చెందారు.ఆయన మృతి పట్ల సంతాపం తెలుపుతూ మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ ఆయన మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.నివాళులు అర్పించిన వారిలో జెనిగ కనకయ్య, బొబ్బలి లింగయ్య, నడింపల్లి ఎర్ర వెంకన్న, ఏర్పుల యాదయ్య, దూదిమెట్ల వెంకటేశ్వర్లు, బెల్లి దశరథ, నడింపల్లి లింగయ్య, లింగాల రమేష్, తెలుసూరి నరసింహా, బొబ్బలి మధు, జాల సైదులు తదితరులు ఉన్నారు.

## గంజి రంగమ్మ మృతదేహానికి నాయకుల నివాళి

*చిట్యాల, అక్టోబర్ 16, ప్రభాతవార్త :*

చిట్యాల మున్సిపాలిటీకి చెందిన సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు సోదరి గంజి రంగమ్మ (81) అనారోగ్యంతో బుధవారం మృతి చెందింది. విషయం తెలుసకున్న చిట్యాల మున్సిపల్ ఛైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు దైద రవీందర్, నల్గొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల సీపీఎం పార్టీ కార్యదర్శులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, ఎండీ జహంగీర్, జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, బొజ్జ చినవెంకులు, జిట్ట సరోజ, మండల రూరల్ కార్యదర్శి అరూరి శ్రీను, మార్కెండేయ పద్మశాలి సంఘం సభ్యులు గంజి వెంకటేశం, మిర్యాల ప్రకాష్, కుకుడాల గోవర్ధన్, జిల్లా సత్తయ్య, జెల్లా మనోహర్‌లతో పాటు పలువురు నాయకులు రంగమ్మ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



# హమాలీలకు ఖరీదుదారులకు గొడవ

## నాలుగు గంటల వరకు టెండర్లు లేటురైతులు రోడ్డుపై ధర్నానాలుగు గంటలు ఆలస్యంగా టెండర్లు

తిరుమలగిరి 16 ప్రభాతవార్త





తిరుమలగిరి మార్కెట్ ఆవరణలో బుధవారం నాడు రైతులు తీసుకవచ్చిన ధాన్యానికి రోజువారి టెండర్ల కంటే దాదాపుగా నాలుగు గంటల సమయం దాటిపోయింది. ఇదేమిటని రైతులు అయోమయానికి గురై రోడ్డుపై రాస్తారోకో చేయడంతో స్థానిక తహసీల్దార్ హరిప్రసాద్, ఎస్ఐ సురేష్ మార్కెట్ కార్యాలయానికి వచ్చి రైతులతో మాట్లాడి సమస్య ఏమిటి అని అడగగా నాలుగు గంటలు కావస్తున్నా ఇప్పటివరకు కాంటాలు వేయలేదని చెప్పడంతో కార్యదర్శి శ్రీధర్ దగ్గరికి వెళ్లి మాట్లాడడంతో ఖరీదుదారుల హమాలీల మధ్య ఉన్న సమస్య బయటకు వచ్చింది. ఏమిటని అడగడంతో ఖరీదుదారులు సిల్క్ బస్తాలు ఇస్తామని చెప్పగా హమాలీలు సిల్క్ బస్తాలలో కాంటాలు చేయలేమని గన్ని బస్తాలలో కాంటాలు వేస్తామని చెప్పడంతో ఖరీదుదారుల వద్ద సరిపోను గన్ని బస్తాలు లేవని చెప్పడంతో సిల్క్ బస్తాలు అయితే మేము కాంటాలు చేయమనడంతో ఖరీదుదారులు టెండర్లలో జాప్యం చేశారని విషయం బయటపడింది. మీ సమస్య గురించి రైతులను ఇబ్బందులకు గురి చేస్తే బాగుండదని ఈరోజు ఏ విధంగానైనా కాంటాలు చేసి ఏదైనా సమస్య ఉంటే రేపు (గురువారం) చర్చించుకోండని అధికారులు తెలిపారు. తహసీల్దార్, ఎస్ఐ వారి ఇద్దరిని ఒప్పించి బుధవారం కాంటాలు వేయించారు. గురువారం నుండి ఖరీదుదారులు మరియు హమాలీలు మీ సమస్య చర్చించుకున్న తర్వాత మార్కెట్ ఉంటుందని అప్పటివరకు మార్కెట్ లావాదేవీలు జరగవని చెప్పడంతో హమాలీలు ఆ షరతుకు ఒప్పుకోని బుధవారం ధాన్యాన్ని కాంటాలు వేయడానికి ఒప్పుకోని లేటుగా కాంటాలు వేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి శ్రీధర్, ఖరీదుదారులు లక్ష్మయ్య, ఉపేందర్, సుధాకర్, నరసింహారెడ్డి, హమాలీలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మానవాళి మనుగడకు మార్క్సిజమే మార్గం

## మానవాళి మనుగడకు మార్క్సిజమే మార్గం

తిరుమలగిరి 16 ప్రభాతవార్త



ప్రపంచ మానవాళి మనుగడకు మార్క్సిజం తప్పా మరో సిద్ధాంతం లేదని దోపిడి రాజ్యం అంతమై కష్ట జీవుల రాజ్యం రావాలని సమ సమాజం కోసం ప్రతి కమ్యూనిస్టు కార్యకర్త పోరాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు పిలుపునిచ్చారు. బుధవారం తిరుమలగిరి మండలం తొండ గ్రామ సిపిఎం శాఖ మహాసభ జరిగింది. ఈ సభలో ఆయన మాట్లాడుతూ నూటికి తొంబై మంది కష్ట జీవుల శ్రమను కొద్ది మంది కార్పొరేట్ గుత్తా పెట్టుబడి దారులు దోచుకుంటున్నారని ప్రకృతి వనరులను జాతి సంపదను ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు మోడీ ప్రభుత్వం కట్టబెడుతుందని విమర్శించారు. ప్రభుత్వాలు నిత్యావసర సరుకుల ధరలను అదుపు చేయడంలో ఘోరంగా వైఫల్యం చెందాయని ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. మహాసభ ప్రారంభానికి ముందు పురుగుజ్జ వెంకటయ్య జెండా ఆవిష్కరణ చేయగా సభకు పోరెల్ల సోమయ్య అధ్యక్షత వహించారు. ఈ మహాసభలో మండల కన్వీనర్ గుమ్మడవెల్లి ఉప్పలయ్య, మండల కమిటీ సభ్యులు కడారి లింగయ్య, గ్రామశాఖ సభ్యులు నాగులగాని వెంకన్న, చిత్తలూరి భిక్షం, తిపిరాల సోమయ్య, బండారి సోమయ్య, వేల్పుల ఉప్పలయ్య, ఒడపల్లి సోమయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం పోతరాజు వెంకటయ్యను శాఖ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన డిఆర్‌డిఓ పిడి శేఖర్‌రెడ్డి

శాలిగౌరారం 16 ప్రభాతవార్త



నల్గొండ జిల్లా శాలిగౌరారం మండలం బైరవునిబండ గ్రామంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డిఆర్‌డిఓ పిడి శేఖర్‌రెడ్డి బుధవారం ఉమా మహేశ్వర గంగా భవాని దేవస్థానం గుడి దగ్గర పూజలు నిర్వహించి ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఆర్‌డిఏ పిడి శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం సన్నాలకు 500 రూపాయల బోనస్ అందిస్తుందన్నారు. హామాలీలకు వడ్ల 45 రూపాయల చొప్పున నిర్ణయించిందన్నారు. రైతులకు ఇబ్బందులు ఉంటే ఆ బ్యానర్‌లో ఉన్న టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎం మోహన్‌రెడ్డి, ఎంపిడిఓ జ్యోతిలక్ష్మి, బైరవుని బండ మాజీ సర్పంచ్ దండ రేణుక-అశోక్‌రెడ్డి, ఎపిఎం జానకి, శాంత, ఏఓ సౌమ్య శృతి, ఏపిఓ జంగమ్మ, ఈసి వెంకటచారి, ఏఈఓ వీరేష్, సంఘబంధం అధ్యక్షురాలు మోదుగు అండాలు ఉమ మహేశ్వర గంగా భవాని దేవస్థానం చైర్మెన్ యాదగిరిరెడ్డి, మాజీ సర్పంచ్ నర్సిరెడ్డి, చంద్రారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సైదులు, హమాలి సంఘం అశోక్, యాదయ్య, వెలుగు సిసిలు చంద్రయ్య, సైదులు, శంకర, సత్తమ్మ, గంగులు, రైతులు పాల్గొన్నారు.

# మూత్రశాలలు ప్రారంభం

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:

పట్టణం కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తడక రమేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మూత్రశాలలు పునః ప్రారంభం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తడక వెంకటేష్, టీఆర్ ఫౌండేషన్ చైర్మన్ తడక రమేష్, చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు అంకం పాండు తదితరులు పాల్గొన్నారు.




# డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన

తిరుమలగిరి 16 ప్రభాతవార్త



సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు నాగారం సిఐ రఘువీర్‌రెడ్డి తిరుమలగిరి ఎస్ఐ సురేష్ మండల కేంద్రంలోని వడ్డెర కాలనీలో మూఢనమ్మకాలపై సైబర్ నేరాలపై గంజాయి, డ్రగ్స్ మత్తు మందులపై రోడ్డు ప్రమాదాలపై పోలీసు కళాబృందంతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సిఐ రఘువీర్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఆధ్వర్యంలో మూఢ నమ్మకాలపై రోడ్డు ప్రమాదాలపై సైబర్ నేరాలపై గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయాలన్నారు. అలాగే రోడ్డు నియమ నిబంధనలు తెలుసుకోవాలని అతివేగం ప్రయాణించవద్దని వేధింపులపై 100కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఎస్ఐ సురేష్ మాట్లాడుతూ గంజాయి మత్తు మందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. అనంతరం పోలీసు కళా బృందం వారు చక్కటి సాంస్కృతిక పాటలతో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ నికోలస్, కానిస్టేబుల్ హరిబాబు, కళాబృందం ఇన్‌చార్జి ఎల్లయ్య, గోపయ్య, గురులింగం, క్రిష్ణ, చారి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో గ్రూప్ రాజకీయాలు చేస్తే తగిన మూల్యం చెల్లిస్తారు

## -కాంగ్రెస్ నాయకుడు తడక వెంకటేష్

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:



పోచంపల్లి మండల పరిధిలో ఎవరైనా గ్రూప్ రాజకీయాలు చేస్తే భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లిస్తారని కాంగ్రెస్ పార్టీ నాయకుడు తడక వెంకటేష్ హెచ్చరించారు. పట్టణ కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తడక వెంకటేష్ మాట్లాడుతూ.. గత 30 సంవత్సరాల నుంచి భువనగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ లేకున్నా కార్యకర్తలను క్యాడర్ కంటికి రెప్పలా కాపాడుకుంటూ వస్తూ ఈరోజు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మండలాలలో వివిధ నాయకులు గ్రూప్ రాజకీయాలు చేయడం ప్రారంభించారు. దీనిని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కూడా విషయంపై చర్య తీసుకోవాలని మండలంలానికి చెందిన నాయకులు టౌన్‌లో పెత్తనం చెలాయిస్తే ఊరికినేది లేదని, నేను పదవికే రాజీనామా చేశారు కానీ పార్టీకి రాజీనామా చేయలేదు అని ఎవరు అధైర్య పడకుండా ఉండాలని పేర్కొన్నారు. అంతేకాకుండా నేను రాజీనామా చేసిన తర్వాత నా బాటలో రాజీనామా చేసిన వారు తమ రాజీనామాలను ఉపసంహరించుకోవాలని, నన్ను నమ్ముకుని తగ్గిన న్యాయం త్వరలోనే చేస్తారని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు భారత లవ కుమార్, పోచంపల్లి అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్, కౌన్సిలర్ బోగభాను విష్ణు, చేనేత కార్మిక సంఘం మాజీ అధ్యక్షురాలు మెరుగు శశికళ, కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, కుక్క కుమార్, గునిగంటి వెంకటేష్ గౌడ్, కీర్తి సంజీవ, గ్యార సందీప్ కుమార్, బిజిలి కుమార్, జునుకుల జయసూర్య, సయ్యద్ అజాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట ప్రకారం 31 వేల కోట్ల రూపాయల రైతుల రుణమాఫీ చేస్తాం

**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**
**రైతులకు న్యాయం చేసేందుకు రైతు సంక్షేమ కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు**
**రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**



నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త

బుధవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని ఎస్ఎల్‌బిసి బత్తాయి మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అలాగే పత్తి కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వ్యవసాయ శాఖ మంత్రి తమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ గడిచిన 5 సంవత్సరాలలో రైతుకు ఏ బ్యాంకులో ఎంత బాకీ ఉన్నా రెండు లక్షల వరకు రుణమాఫీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకుందని క్యాబినేట్ నిర్ణయం ప్రకారం 22 లక్షల తెల్ల రేషన్ కార్డులు కలిగిన రైతులకు ఇదివరకే 18 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేస్తూ వారి ఖాతాలలో జమ చేయడం జరిగిందని ఈ నెలాఖరు నాటికి తెల్ల కార్డులు లేని 4 లక్షల మంది రైతులకు వారి ఖాతాలలో రుణమాఫీ డబ్బులు జమ చేస్తామని తెలిపారు. 2 లక్షల రూపాయల పైన రుణాలు ఉన్న రైతులకు కూడా రుణాలు మాఫీ చేసేందుకు షెడ్యూల్ ప్రకటిస్తామని ఎట్టి పరిస్థితులలో ఈ పంట కాలంలోనే 31 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసి తీరుతామని మంత్రి స్పష్టం చేశారు. దీంతో పాటు పంట కాలానికి 7500 రూపాయల రైతు బంధు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకోవడం జరిగిందని ఎన్ని ఇబ్బందులు వచ్చిన రైతు బంధు ఇస్తామని వెల్లడించారు. అలాగే ఈ సంవత్సరం నుండే రైతు పంటల భీమాను సైతం అమలు చేస్తామని రైతులు ఏ పంట వేసిన ప్రభుత్వమే ప్రీమియం చెల్లించి రైతు పంట బీమా ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలులో భాగంగా రైతులు ధాన్యాన్ని సక్రమంగా కొనుగోలు కేంద్రాలకు తీసుకరావాలని పత్తిని సైతం అలాగే తేవాలని ఈ సంవత్సరం తెలంగాణలో కోటి 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండి దేశానికి అన్నం పెట్టే విధంగా తెలంగాణ తయారుకానుందని తెలిపారు. జనవరి నుండి రేషన్ కార్డుల ద్వారా అందరికి సన్న బియ్యం ఇవ్వాలని నిర్ణయించడం జరిగిందని అందుకే సన్న రకాలకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ వస్తుందని అన్నారు. ఆయిల్ ఫామ్ వల్ల మంచి లాభాలు, దిగుబడి ఉన్నందున రైతులు ఆయిల్ ఫామ్ పంటల సాగుపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని నల్గొండ జిల్లాలో ఈ సంవత్సరం 10 వేల ఎకరాలలో ఆయిల్ ఫామ్ వేసారని ప్రతి ఎకరాకు లక్షన్నర నుండి రెండు లక్షల రూపాయల వరకు ఆయిల్ ఫామ్ ద్వారా ఆదాయం వచ్చే అవకాశం ఉందని అందువల్ల రైతులు ఆయిల్ ఫామ్ తోటలు వేయాలని ఆయన కోరారు. ఇంకా 70 లక్షల ఎకరాలలో ఆయిల్ ఫామ్ తోటలు వేసే అవకాశం ఉందని 5 సంవత్సరాలలో తెలంగాణలో 10 లక్షల ఎకరాల ఆయిల్ ఫామ్ సాగు చేయాలని ఆయన రైతులకు పిలుపునిచ్చారు. కరీంనగర్, మెదక్, మహబూబ్‌నగర్‌లో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీలను ఏర్పాటు చేస్తున్నామని తర్వాత నల్గొండలో ఫ్యాక్టరీ కటిస్తామని వెల్లడించారు. రాష్ట్ర,



రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ రైతులకు న్యాయం చేసేందుకు రైతు సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు. రైతు రుణమాఫీలో భాగంగా ఇప్పటి వరకే 18 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేయడం జరిగిందని నల్గొండ జిల్లాలో రాష్ట్రంలోనే అత్యధికంగా ధాన్యం పండుతుందని రైతులు ధాన్యాన్ని ఎండబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకవస్తే 24 గంటల్లో ధాన్యాన్ని కొనుగోలు చేసి డబ్బులు చెల్లించే



ఏర్పాటు చేస్తామన్నారు. ఎస్ఎల్‌బిసి వద్ద గతంలో బత్తాయి కోసం నిర్మించిన షెడ్డులో కోల్డ్ స్టోరేజీ ఏర్పాటు చేయాలని వ్యవసాయ శాఖ మంత్రితో విజ్ఞప్తి చేశారు. అనంతపూర్ తర్వాత నల్గొండ జిల్లాలోనే అత్యధికంగా బత్తాయి సాగు జరగుతుందని సుమారు 50,000 ఎకరాలలో బత్తాయి సాగు చేస్తారని తెలిపారు. జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో భాగంగా నల్గొండ జిల్లాలో 375 కేంద్రాలు ఏర్పాటు చేయనున్నామని ఇందులో భాగంగా ఇప్పటి వరకే 152 కొనుగోలు కేంద్రాలు ప్రారంభిచడం జరిగిందని ఈ వారం చివరి వరకు అన్ని కేంద్రాలు ప్రారంభిస్తామని కొనుగోలు కేంద్రాలలో తేమ కొలిచే యంత్రాలు, తూకం యంత్రాలు, లారీలు, హమాలీల వంటి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఎంపిడిఓ, ఎపిఎం, అసిస్టెంట్ రిజిస్ట్రార్‌ల ద్వారా ప్రతి కేంద్రానికి ఒక ఇన్‌చార్జి ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ రైతులకు ఇబ్బంది లేకుండా చూస్తున్నామని పేర్కొన్నారు. పత్తి కొనుగోలులో భాగంగా జిల్లాలో 24 జిన్నింగ్ మిల్లులు ఉండగా రెండు కేంద్రాలు పెండింగ్‌లో ఉన్నాయని ఈ సంవత్సరం 3,52,000 మెట్రిక్ టన్నుల పత్తి మార్కెట్‌కు వస్తుందని అంచనా వేయడం జరిగిందని బుధవారం నుండి జిల్లాలో పత్తి కొనుగోలు ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మెన్ నాగేశ్వరరావు, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మెన్ రమేష్, స్థానిక కౌన్సిలర్ అలివేలు, డిసిసిబి డైరెక్టర్ సైదులు, పిఏసిఎస్ డైరెక్టర్లు, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, మార్కెటింగ్ జిల్లా అధికారి ఛాయా దేవి, ఆర్డివో శ్రీదేవి, డిఎస్పీ శివరాంరెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు కార్యక్రమానికి హాజరయ్యారు.

# పత్తి కొనుగోలుకు ఏర్పాటు చేయాలి

**జిల్లాలో ఆరు కేంద్రాల్లో పత్తి కొనుగోలు**
**క్వింటాలకు మద్దతు ధర రూ. 7521 నిర్ణయం**
**కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్**

**ప్రభాతవార్త, సూర్యాపేట :** జిల్లాలో పత్తి కొనుగోలు చేయుటకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. బుధవారం కలెక్టర్ సమావేశ మందిరం నందు జిల్లాలో పత్తి కొనుగోలు ప్రక్రియకు సంబంధించి సిపిఐ, వ్యవసాయ, మార్కెటింగ్, తూనికల కొలతలు, పోలీస్, రవాణా, జిన్నింగ్ మిల్లుల యజమానులతో పాటు సంబంధిత శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తేజస్ మాట్లాడుతూ పత్తి క్వింటాలుకు సిపిఐ కనీస మద్దతు ధర 7521 లుగా నిర్ణయించడం జరిగిందని తెలిపారు. వ్యవసాయ అధికారుల సమాచారం మేరకు జిల్లాలో 78 వేల ఎకరాలలో పత్తి సేకరణకు అవకాశం ఉందని తెలిపారు. జిల్లాలో 6 జిన్నింగ్ మిల్ కేంద్రాలలో పత్తి కొనుగోలు చేస్తారని, సూర్యాపేటలో 1, మంజీత్ కాటన్ ప్రైవేట్ లిమిటెడ్ బాలెంల, తిరుమలగిరిలో 3 జిన్నింగు మిల్లులు, సిద్ధి ఫైబర్, సంతోషిమాత కాటన్ ఇండస్ట్రీస్, శ్రీనివాస జిన్నింగ్ మిల్, చింతలపాలెంలో 2 జెన్నింగ్ మిల్లులు డాక్టర్ అండ్ ఫ్రెండ్స్ కాటన్ జిన్నింగ్ మిల్, భారతమ్మ కాటన్ మిల్లు వద్ద కొనుగోలు జరుగుతుందని సిపిఐ అధికారులు అన్ని ఏర్పాట్లు చూడాలని కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా కొనుగోళ్ల గురించి గ్రామాలలో విస్తృత ప్రచార నిర్వహించాలని మార్కెట్ అధికారులకు కలెక్టర్ సూచించారు. గోడపత్రికలు, కరపత్రాలు ముద్రించి ప్రచారం చేయాలని, కనీస మద్దతు ధర గురించి రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. రైతుల నుండి కొనుగోలు చేసే వద్ద త్రాగునీరు ట్యాంకు ఏర్పాటు చేయాలన్నారు. చివరి కేజీ వరకు పత్తి కొనుగోలు చేస్తామని తెలిపారు. ఫైర్ ఆఫీసర్స్ మిల్లులను పరిశీలించి నివేదిక అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. పోలీస్ అధికారులు అన్ని చోట్ల బందోబస్తు నిర్వహించాలని అలాగే ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా



చూడాలన్నారు. విద్యుత్ శాఖ అధికారులు నిరంతర విద్యుత్ సరఫరా ఉండేటట్లుగా చూడాలన్నారు. మిల్లు యజమానులు హమాలీల సమస్య లేకుండా చూడాలని తెలిపారు. పత్తి కొనుగోలు చేసిన మూడు రోజులలో రైతు ఖాతాలో డబ్బులు జమ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి సమస్య ఉత్పన్నమైన టోల్‌ఫ్రీ నెంబర్ 6281492368కు ఫోన్ చేయాలని కలెక్టర్ తేజస్ సూచించారు. లీగల్ మెట్రాలజీ అధికారులు జర్నింగ్ మిల్లుల వద్ద తూకం కచ్చితంగా ఉండేలా చూడాలని ఎలక్ట్రానిక్ తూకం స్కేల్‌ని కూడా తనిఖీ చేయాలని, గిన్నింగ్ మిల్లుల వద్ద కంప్యూటర్లు, ప్రింటర్లు, వెబ్ కెమెరాలు, తూనికలు, ఫింగర్ ప్రింటర్స్ స్కానర్లు, ఇంటర్నెట్ సదుపాయం. ఏఎంసీ కార్యదర్శులు పరిశీలించిన నివేదిక సమర్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లతా, సూర్యాపేట మార్కెటింగ్ అధికారి ఆర్ సంతోష్ కుమార్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ జానయ్య, విద్యుత్ శాఖ అధికారి ఉదయ్ భాస్కర్, డిఐసి జనరల్ మేనేజర్ జే సీతారాం, ఆర్డిఓ జి. సురేష్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి జి. శ్రీధర్ రెడ్డి, మార్కెటింగ్ అధికారులు కే. శ్రీధర్, డి. శ్రీనివాసరావు, వెంకట్ రెడ్డి, జిన్నింగ్ మిల్లు యజమానులు ఆరు రామన్, సిహెచ్ లక్ష్మీనారాయణ, ఉదయ్ కుమార్, కే సంజీవరెడ్డి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శులు సస్పెండ్

**అదనపు గిర్దావర్ సస్పెండ్**

**ప్రభాతవార్త, సూర్యాపేట :**



నూతనకల్ మండలం లోని మాచినపల్లిలో జరిగిన సంఘటనలపై ఇద్దరు పంచాయితీ సెక్రెటరీలను ఒక అదనపు గిర్దవార్‌ను సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు 11 మంది అనర్హులైన లబ్దిదారులకు అందజేసిన విషయంపై వచ్చిన ఫిర్యాదు మేరకు జిల్లా కలెకన్టర్ విచారణకు ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాలనుసారం సూర్యాపేట, ఆర్డీవో, నూతనకల్ తాసిల్దారులు విచారణ జరిపి 11 మంది లబ్దిదారులు అనర్హులుగా గుర్తించడమైనది ఇట్టి లబ్దిదారులపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి, తప్పుడు మ్యారేజీ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్స్ ఇచ్చిన దరిసెనపల్లి పంచాయతీ సెక్రెటరీ వెంకట్‌రెడ్డి, మిరియాల పంచాయతీ సెక్రెటరీ అనిల్‌లను కలెక్టర్ తేజస్ సస్పెండ్ చేశారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్దిదారులను క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరపకుండా చెక్కులు అందజేసినందుకు విదుల పట్ల నిర్లక్ష్యంగా వహించినందుకు నూతన్‌కల్ మండలం అదనపు గిర్దావార్ లక్ష్మి ప్రసాద్‌ను కూడా సస్పెండ్ చేసినట్టు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పథకాలు అందజేతలో నిర్లక్ష్యంగా ఉన్న, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన అట్టి అధికారులను, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.

# కార్మికులు ఐక్యతతో హక్కులను సాధించుకోవాలి

**- సిఐటియు సంఘంలో 300మంది చేరిన కార్మికులు**

**-మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి**

*మిర్యాలగూడ, అక్టోబర్ 16 (ప్రభాతవార్త*



రైతాంగ కార్మిక పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎర్రజెండా నిరంతరం పోరాటం చేస్తుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. బుధవారం వివిధ రాజకీయ పార్టీల కార్మిక సంఘాలకు చెందిన 300మంది ఎఫ్‌సిఐహమాలీ కార్మికులు అయా కార్మిక సంఘాలకు రాజీనామా చేసి రంగారెడ్డి సమక్షంలో సిఐటియు కార్మిక సంఘంలో చేరారు. ఈ సందర్భంగా వారిని సిఐటియూ కండువా కప్పి సంఘంలోకి అహ్వానించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దోపిడి వర్గాలకు వ్యతిరేకంగాపేద ప్రజల కార్మికుల హక్కుల సాధన కోసం రాజీలేని పోరాటాలు చేస్తున్నామన్నారు. కార్మికులు ఐక్యంగా ఉండి తమ హక్కుల సాధనభవిష్యత్‌లో బలమైన ఉద్యమాలు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాసేందుకు కొత్త చట్టాలను తీసుకొచ్చిందని, ఆ చట్టాలద్వారా కార్మిక సంఘాలు నిర్వీర్యం అవుతాయని, కనీసం సంక్షేమ పథకాలు అందడం లేదని అవేదన వ్యక్తం చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారంకోసం తమవంతు సహకారం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా నాయకులు రవినాయక్, తిరుపతి రామ్మూర్తి, కార్మికులు లాలునాయక్, భిక్షానాయక్, మౌలా, చిన్న, రామారావు, విజయ్, బాలాజీ, చిన్న, బాల, కృష్ణ,చందర్, చత్రు, విల్లు, దీప్లా, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి

**..ఎంఈవో రవినాయక్**

*త్రిపురారం,16అక్టోబర్,(ప్రభాతవార్త:*



డిఎస్సీ 2024లో నూతనంగా ఉపాధ్యాయులుగా నియమితులైనవారు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని మండల విద్యాధికారి రమావత్ రవినాయక్ అన్నారు.డిఎస్సీలో ఎంపికై మండలంలోని వివిధ పాఠశాలలకు కేటాయించబడిన 13మంది నూతన ఉపాధ్యాయులకు బుధవారం ఆయన నియామక పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను పటిష్టపరిచి ,నిర్దిష్టమైన కార్యాచరణతో విద్యార్థుల హాజరుశాతాన్ని పెంచి మెరుగైన విద్యాబోధన అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు మండల అధ్యక్ష కార్యదర్శులు ఇన్నార్ల్ ప్రధానోపాధ్యాయులు రవికుమార్,పులిజాల విష్ణుకుమార్, వెంకట్,సతీష్,పాండ రి,దశరథ,శివయ్య,తదితరులు ఉన్నారు.

## వరదబాధితులకు అండగా ఉంటాం

**డిసిసిబి డైరెక్టర్ జయరాం నాయక్**



*త్రిపురారం,16అక్టోబర్,(ప్రభాతవార్త:*

ప్రకృతి విలయంతో అల్లాడిన ఖమ్మం వరదబాధితులకు అండగా ఉంటామని డిసిసిబి డైరెక్టర్ జయరాం నాయక్ అన్నారు.వరదబాధితుల సహాయార్థం స్థానిక సెంట్రల్ కోఆపరేటివ్ బ్యాంక్, సహకార సంఘం ఉద్యోగులు స్వచ్ఛందంగా సేకరించిన 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని బుధవారం సిసి బ్యాంక్ మేనేజర్ స్వచ్ఛభారత్‌కు అందజేశారు.ఈ కార్య క్రమంలో సిఈవో నర్సయ్య, బ్యాంకు సూపర్వైజర్ ప్రసాద్,ఫాక్స్ డైరెక్ట ర్లు వెంకటరెడ్డి,సైదానాయక్, గుడిపాటి సైదులు, ఉన్నారు.

## మహిళల భద్రతకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలి

*త్రిపురారం,16అక్టోబర్,(ప్రభాతవార్త:*

మహిళలపై జరుగుతున్న దాడులు,దౌర్జన్యాలను అరికట్టి వారి భద్రతకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు దైద జానకమ్మ అన్నారు.మండల కేంద్రంలో బుధవారం మండల మహిళా సంఘం మహాసభ చందనబోయిన రాములమ్మ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలన్నారు.అనంతరం ఐద్వా మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు.

## గుర్తు తెలియని దుండగుల కత్తుల దాడిలో వ్యక్తి మృతి

**సంఘటనా స్థలాన్ని పరిశీలించిన సిఐ వీరబాబు**

*మిర్యాలగూడ, అక్టోబర్ 16 (ప్రభాతవార్త*





మాడ్గులపల్లి మండలం నారాయపురానికి చెందిన కాకునూరి కొండయ్యగౌడ్(63)పై గుర్తు తెలియని దుండగులు కత్తులతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన ఘటన బుధవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు కొండయ్య ఇంట్లో ఉండగా ఆటోలో వచ్చిన గుర్తు తెలియనిదుండగులు కొందరు అతన్ని బయటకు రమ్మని వెంట తెచ్చిన కత్తులతో విక్షణారహితంగా దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డాడన్నారు. చనిపోయినట్లు భావించిదుండగులు పారిపోతుండగా కుటుంబ సభ్యులు స్థానికులు గమనించ మరో వ్యక్తిని పట్టుకున్నట్లు తెలిపారు. వారిని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించినట్లుగా సమాచారం.దాడి సంఘటనను గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన గాయాలపాలైన కొండయ్యను నల్లగొండ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లుతెలిపారు. ఘటన స్థలాన్ని మిర్యాలగూడ రూరల్ సిఐ కె.వీరబాబు, మాడ్గులపల్లి ఎస్ఐ ఎస్.కృష్ణయ్యలు సందర్శించిసంఘటన వివరాలు, ఆధారాలను సేకరించారు. భూ తగాదాల నేపధ్యంలో హత్య జరిగినట్లుగా స్థానికులు పేర్కొంటున్నారు.

## ఆలేరు జల ప్రధాత బీర్ల ఐలయ్యకు కృతజ్ఞతలు

**-మండల కాంగ్రెస్ నాయకులు మేడిశెట్టి సురేష్**

*రాజాపేట, అక్టోబర్ 16 (ప్రభాతవార్త :*



ఆలేరు జల ప్రధాతగా ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చరిత్రలో నిలిచిపోనున్నారని రాజపేట మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు మేడిశెట్టి సురేష్ అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సరైన వర్షాలు లేని రాజపేట మండలానికి మల్లన్న సాగర్ ద్వారా నీళ్లను వదిలిన ఘనత బీర్ల ఐలయ్యకే దక్కిందన్నారు. 15వ ప్యాకేజీ ద్వారా రాజాపేట మండలం సస్యశా మలం కానుందని, గొలుసు కట్టు చెరువులు నీటితో నింద అన్నారు. ప్రభుత్వ నిధులు లేదా సొంత నిధులతో రాజాపేట మ ండలానికి కాల్వల ద్వారా సా గునీరు అందిస్తానని బీర్ల ఐల య్య చెప్పడంతో పార్టీలకతీతంగా రైత ాంగం సంతోషం వ్యక్తం చేస్తున్నారని, దీంతో శాశ్వత సమస్య పరిష్కారం కానుందని సురేష్ అన్నారు.

## మిర్యాలగూడ వార్త

## జ్ఞానసుందర్ వ్యాఖ్యలు అవివేకం

**మచ్చ ఏడుకొండలు**

*మిర్యాలగూడ, అక్టోబర్ 16 (ప్రభాతవార్త*



ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణమాదిగపై మాలమహానాడు నాయకులు జ్ఞానసుందర్ వ్యాఖ్యలు అవివేకంతో చేసినవని మిర్యాలగూడఎమ్మార్పీఎస్ ఇంచార్జి మచ్చ ఏడుకొండలు ఆరోపించారు. బుధవారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూఎస్సీ వర్గీకరణ కేటగిరిలోని 59 కులాల భాగస్వామ్యం దిశగా చూడాలి కానీ మాల మాదిగల పంచాయతీ కాదన్నారు. ఎస్సీ వర్గీకరణతో పాటువికలాంగుల సంక్షేమం ఆటోసిటీ పునరుద్దరణ కోసం మంద కృష్ణ చేసిన పోరాటం గుర్తించాలని కోరారు. రాజకీయ, శాసన, న్యాయ ప్రక్రియలతోచేపడుతున్న వర్గీకరణని వ్యతిరేకించడం మానుకోవాలని హితవుపలికారు. ప్రజాస్వామ్యంలో నచ్చిన పార్టీకి మద్దతు ఇవ్వచ్చునని, మంద కృష్ణఉద్యమాన్ని, వ్యక్తిత్వాన్ని కించపరిస్తే జ్ఞానసుందర్‌ని రాష్ట్రంలో తిరగనివ్వమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మడుపు శ్రీనివాస్, నాగరాజు,ఎం.సురేష్, మేక నాగరాజు, డి.సురేష్, మడుపు సూరన్న, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలని సిఎంకి ఉత్తరాలు

**-రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్**

*మిర్యాలగూడ, అక్టోబర్ 16 (ప్రభాతవార్త*



రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న బిసి విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలని బిసి యువజన సంఘంఆధ్వర్యంలో సిఎంకి ఉత్తరాలు రాసినట్లు బిసి యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు.బుధవారం అయన మాట్లాడుతూ బిసి విద్యార్థుల పెండింగ్ ఫీజు బకాయిలను తక్షణమే విడుదల చేయాలని కోరారు. ఫీజు రియంబర్స్‌మెంట్‌పైఆధారపడి లక్షలాది మంది పేద విద్యార్థులు చదువుతున్నారని అన్నారు. మూడు ఏళ్లుగా ఫీజురియంబర్స్‌మెంట్ విడుదల చేయకపోవడంతోబిసి విద్యార్థులు తీవ్ర అందోళనకు గురవుతున్నారన్నారు. బకాయిలున్న నాలుగువేల కోట్లను చెల్లించాలని కోరారు. ఆయన వెంట పట్టణ బిసి యువజన సంఘం అధ్యక్షులు చిలుకల మురళీయాదవ్, ఎర్రవెల్లి గంగాధర్, నరిసంహ, నరేష్,శైలేందర్, రాములు, సైదానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థికి ఎన్ఆర్ఐ ఆర్థిక సహాయం

కొండమల్లేపల్లి, అక్టోబర్ 16 (ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2021లో పదవ తరగతి విద్యను అభ్యసించిన కూరాకుల అశ్విని గణిత ఉపాధ్యాయుడు కొలనుపాక శ్రీపతి చేత ఉచితంగా ఆన్‌లైన్‌లో పాలిసెట్ తరగతులు విని నల్లగొండలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో డిప్లమా ఇన్ కంప్యూటర్ సైన్స్‌లో ప్రవేశం పొంది కోర్సు పూర్తి చేసి ఈసెట్ రాసి 190వ ర్యాంక్ సాధించి సీబీఐటీ ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్‌లో అడ్మిషన్ పొందింది. ఉచితంగా సీటు సాధించిన, హాస్టల్ ఫీజు చెల్లించలేని పరిస్థితిలో ఉన్న విషయాన్ని గణిత ఉపాధ్యాయుడు శ్రీపతిరావు దినపత్రికలలో, సామాజిక మాధ్యమాలలో పోస్టు చేయగా వారి పూర్వ విద్యార్థి ఎన్ఆర్ఐ, అమెరికా నివాసి, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ చిన్నపరెడ్డి విద్యాసాగర్ రెడ్డి స్పందించి కూరాకుల అశ్వినికి హాస్టల్ ఫీజు నిమిత్తం రూ.60వేల చెక్కును అందజేశారు. దాతృత్వం చాటుకున్న విద్యాసాగర్ రెడ్డికి విద్యార్థి తల్లిదండ్రులు, పలువురు కృతజ్ఞతలు తెలియజేశారు.

## రతన్ టాటాకు భారత రత్న ఇవ్వాలి

**సామాజిక ఉద్యమకారుడు మధుయాదవ్**

మోతె,16అక్టోబర్,(ప్రభాతవార్త:

దేశం కరోనాతో పోరాడుతుంటే వందల కోట్ల రూపాయలు సాయం చేయడమేకాకుండా ,నా దేశ ప్రజలు కష్టాల్లో ఉంటే వారికోసం ఆస్తిమొత్తం ఇస్తామన్న గొప్ప మానవతావాది రతన్ టాటా అని సామాజిక ఉద్యమకారుడు ఉప్పుల మధుయాదవ్ అన్నారు.అంతటి మహోన్నత వ్యక్తికి దేశ అత్యున్నత పురస్కారం భారతరత్న ప్రధానం చేసి గౌరవించాలని అన్నారు.ఏ ప్రకృతి వైపరీత్యం వచ్చినా ముందుండి సాయం అందించే గొప్ప మానవతావాది, ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు అందించిన ప్రముఖ పారిశ్రామికవేత్త రతన్‌టాటా అని పేర్కొన్నారు.టాటా గ్రూప్‌తో లక్షలాది కుటుంబాల్లో ఉపాధి కల్పించి వెలుగులు నింపారని,దేశంలో అనేక సంస్థలు నెలకొల్పి ఎలాంటి లాభాపేక్ష లేకుండా అనేకమందికి ఉపాధి ఉద్యోగాలు కల్పించారని ,వారి సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం భారత రత్న అవార్డు ప్రధానం చేసి గౌరవించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మధుయాదవ్ కోరారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

రామన్నపేట, అక్టోబర్ 16, (ప్రభాతవార్త :



రామన్నపేట మండలంలోని బోగారం గ్రామానికి చెందిన వనం చక్రపాణి అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ జిల్లా నాయకుడు కునూరు సాయికుమార్ గౌడ్ మృత దేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివా ళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చి మన ోధైర్యాన్ని కల్పించారు. నిరుపేద కుట ుంబానికి చెందిన వారు కావడంతో రూ. 10 వేలు నగదును ఆర్థిక సాయంగా అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు. ఆయన వెంట వనం కిష్టయ్య, కోడి పాండునాథ్, వనం రవీందర్, వనం సిద్దేశ్వర్, వనం చిన్న శంకరయ్య, అంతటి మల్లేశం గౌడ్, ఇప్ప పాండు రంగారెడ్డి, జిల్లా శ్రీనివాస్, అర్వ నవల్లి అంబదాస్, గుంజే సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## హాలియా మార్కెట్ డైరెక్టర్‌గా ఊరే వెంకన్న

పెద్దవూర, అక్టోబర్ 16 (ప్రభాతవార్త:



మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బుధవారం హాలియాలో లక్ష్మీ నరసింహ గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన సమావేశంలో మార్కెట్ డైరెక్టర్‌గా మాజీ హోంమంత్రి కుందూరు జానారెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే జైవీర్ రెడ్డిల ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తన మీద నమ్మకంతో వచ్చిన పదవి ద్వారా పెద్దవూర సబ్ మార్కెట్ యార్డ్ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. మండల కేంద్రానికి చెందిన నాయకులు పబ్బు గిరి, మిట్టపల్లి కిరణ్ కుమార్, చిన్ని బ్రహ్మారావు, వెంకన్న, కత్తి ముత్యాల రెడ్డి, పోల సైదులు, కర్నాటి శ్రీనివాస్ రెడ్డిలు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## పాఠశాలలో చేరిన నూతన ఉపాధ్యాయులు

కొండమల్లేపల్లి, అక్టోబర్ 16 (ప్రభాతవార్త:



2014లో ఎంపికైన నలుగురు ఎస్జీటీ ఉపాధ్యాయులు, ముగ్గురు స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులు బుధవారం మండల విద్యాశాఖ అధికారి రమావత్ నాగేశ్వర్‌రావు నుండి అపాయింట్‌మెంట్ ఆర్డర్ తీసుకున్నారు. వీరిలో ముగ్గురు స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులు కొండమల్లేపల్లి ఉన్నత పాఠశాలలో చేరగా, నలుగురు ఎస్జీటీలు మండల పరిధిలోని వివిధ ప్రాథమిక పాఠశాలలోకి వెళ్లి విధుల్లోకి చేరారు. నూతనంగా విధుల్లో చేరిన ఉపాధ్యాయులను వివిధ ఉపాధ్యాయ సంఘాల నేతలు అభినందించారు.

## అక్రమంగా తరలిస్తున్న 30క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత

నూతనకల్,16అక్టోబర్,(ప్రభాతవార్త:



అక్రమంగా తరలిస్తున్న సుమారు 60బస్తాలు(30 క్వింటాళ్లు) పిడిఎస్ బియ్యాన్ని మండల పోలీసులు పట్టుకున్నట్లు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం ఎర్రపహాడ్ ఎక్స్ రోడ్‌వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా వెళుతున్న అశోక్ లేలాండ్ వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా అక్రమంగా మద్దిరాల మండలం నుండి ఆత్మకూరు మండలం పాతర్లపాడు గ్రామపంచాయతీ పరిధిలోని రైస్ మిల్లుకు తరలిస్తున్న 60 బస్తాల పిడిఎస్ బియ్యాన్ని ,వాహనాన్ని స్వాధీనం చేసుకుని నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.పట్టుబడిన నిందితుడు గతంలో సివిల్ సప్లైవారు సీజ్ చేసిన రైస్‌ను వేలంపాటలో కొనుగోలు చేసి తీసుకెళుతున్నామని కొన్ని పత్రాలు చూపించగా,వాటిపై అనుమానంతో సివిల్ సప్లై అధికారులకు తెలిపినట్లు, వారు వీటిని నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా తరలిస్తున్నారని తెలిపారన్నారు.వారి ఆదేశానుసారం కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.దీనికి సంబంధించిన నలుగురు నిందితులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి సిఐ శ్రీను, ఎస్ఐ మహేంద్రనాథ్,స్పెషల్ బ్రాంచ్ దండు రవికుమార్ గౌడ్, హెడ్ కానిస్టేబుల్ మల్లయ్య,పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# సూర్యాపేట వార్త

## వివాహ మహోత్సవంలో పాల్గొన్న మాజి ఎమ్మెల్యే

మోతె,16అక్టోబర్,(ప్రభాతవార్త:



మండల పరిధిలోని గొల్లగూడెం గ్రామానికి చెందిన పెరుగు వెంకన్న యాదవ్ కుమారుడి వివాహానికి మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు, మాజీ సర్పంచ్ పెరుగు ఉపేందర్,బిఆర్ఎస్ నాయకులు కండక్టర్ వెంకన్న, బొజ్జ,కొర్ర నరేష్,భిక్షం,పెరుగు లింగయ్య, నరేష్,తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

మోతె,16అక్టోబర్,(ప్రభాతవార్త:



మండల పరిధిలోని సిరికొండ గ్రామానికి చెందిన విజయపాల్‌రెడ్డి , నామవరం గ్రామానికి చెందిన జగత్ రెడ్డిల దశదిన కార్యక్రమంలో బుధవారం ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి,నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి**

మోతె,16అక్టోబర్,(ప్రభాతవార్త:

ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ మద్దతు ధరలు పొందాలని స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి అన్నారు.బుధవారం మండల కేంద్రంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని ,రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తుందన్నారు.కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సంఘమిత్ర, ఏపిఎం వెంకయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్‌రెడ్డి,మండల నా పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

### -సీపీఎం ర్రాష కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ



భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త: మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ అన్నారు. మంగళవారం పోచంపల్లి మండల కార్యదర్శి వర్గ సమావేశం ప్రసాదం విష్ణు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి ధాన్యం కొనుగోలు చేయాలని వారు అన్నారు. రైతు పండించిన ప్రతి గింజ వరి దొడ్డు ధాన్యానికి కూడా బోనస్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలు చేస్తున్న సందర్భంలో ఎక్కడ కూడా రైతులకు నష్టం జరగకుండా ధాన్యం కొనుగోలు చేసే సందర్భంలో రైతులకు కోత విధించకుండా సరైన ధరను ఇస్తూ క్వింటాలుకు ధాన్యాన్ని ఏమాత్రం తరుగు తీసేయకుండా కొనుగోలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. వీరితోపాటు సమావేశంలో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి, కార్యదర్శి వర్గ సభ్యులు కోట రామచంద్రారెడ్డి, మంచాల మధు పాల్గొన్నారు.

# సీపీఎం ఆలేరు పట్టణ రెండవ మహాసభను జయప్రదం చేయండి



ఆలేరు ప్రభాతవార్త: ఈనెల 21 వైయస్సాఎన్ గార్డెన్‌లో జరిగే సీపీఎం ఆలేరు పట్టణ రెండవ మహాసభను విజయవంతం చేయాలని సీపీఎం పట్టణ కార్యదర్శి ఇక్బాల్ పిలుపునిచ్చారు. బుధవారం సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరంతరం కార్మికులు పేదల సమస్యలపై పోరాటాలు నిర్వహించే సీపీఎం పట్టణ మహాసభకు పట్టణ ప్రజలు మద్దతు తెలిపాలని అన్నారు. ఆలేరు పట్టణంలో సీపీఎం పార్టీకి గొప్ప చరిత్ర ఉందని అన్నారు. అనేకమంది అమరుల స్ఫూర్తితో సీపీఎం పార్టీ నిరంతరం పీడిత ప్రజల పక్షాన ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల వ్యతిరేకంగా నిలబడి ఈ ప్రాంతంలో అనేక పోరాటాలు నిర్వహించిదని అన్నారు. సీపీఎం నాయకత్వంలో పట్టణంలోని పేదలకు ఇండ్ల ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ప్రజలను ఐక్యం చేసిన పోరాటాల ఫలితంగానే ఆలేరు పట్టణంలో పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వడం జరిగిందని, అదేవిధంగా పట్టణంలో సాగు భమ్రి కోసం అనేక పోరాటాలు నిర్వహించి అనేక మంది పేద రైతులు దళితులకు సాగుభూమి దక్కే విధంగా ఎన్నో సమయశీల పాట నిర్వహించిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. నేటి పాలకుల అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు ప్రజలను ఐక్యపరిచి భవిష్యత్తులో ఉద్యమాలను నిర్మించుకొనుటకు ఈ మహాసభ వేదిక అవుతుందని అన్నారు. సీపీఎం పట్టణ నాయకులు మోరిగాడి రమేష్, గనగాని మల్లేష్, వడ్డేమాన్ బాలరాజు, వడ్డేమాన్ విప్లవ్, చేన్న రాజేష్, భువనగిరి గణేష్, చెక్క పరశురాములు, ఘనగాని రాజు, మత్స్యం, రామచందర్, ఎర్ర రాజు, ఎండి.ఖలీల్, ఎండి.మతిన్ పాల్గొన్నారు.

# నల్లగొండ - ఆలేరు వయా మోటకొండూర్ బస్సులను పునరుద్ధరించండి



మోటకొండూర్ ప్రభాతవార్త: మోటకొండూర్ మండలం ఏర్పాటు కంటే ముందు నుండి నడుస్తున్న నల్లగొండ-ఆలేరు వయా వలిగొండ చాడ మోటకొండూరు మీదుగా ఆలేరుకు ఉదయం సాయంత్రం రెండు ట్రిప్పులు నల్లగొండ డిపోకు సంబంధించిన బస్సు వస్తూ పోతుండేది. మండలం ఏర్పడిన తర్వాత కూడా కొన్ని సంవత్సరాలు నడిచిన తర్వాత బస్సును నిలిపి వేశారు. దీంతో మండలంలోని నాంచారి పేట, కదిరేణిగూడెం, చాడ, ముత్తిరెడ్డిగూడెం, చందేపల్లి, కొండాపురం వర్టూర్ గ్రామాల ప్రజలు మండల కంఏద్రం రావాలంటే ఈ బస్సుకే వచ్చి పోయేవాళ్లు బస్సు రాకపోకలు లేకపోయేసరికి మండల ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా ఉన్నప్పటి నుండి ఆలేరు నుండి మోటకొండూర్ చాడ వలిగొండ రూట్‌లో ఉండడంతో జిల్లా కేంద్రానికి దగ్గర మార్గం కావడంతో చాలామంది ఈ రూట్లో ప్రయాణించేవారు. చెరువుగట్టు జడల రామలింగశ్వర స్వామి ఆలయానికి వెళ్లే వాళ్లు ఈ మార్గం గుండా అనేకమంది వెళ్తుంటారు. నల్లగొండకు వెళ్లేవారు ఆఫీస్ సమయాలకు బస్సు అందించేది పనులు ముగించుకొని తిరుగు ప్రయాణంలో ఇదే బస్కు వచ్చే వాళ్లే ప్రస్తుతం మోటకొండూరు మండల కేంద్రం ఏర్పడిన తర్వాత మండల ప్రజలకు ఆ బస్సు చాలా సౌకర్యవంతంగా ఉండేదని ప్రజలు వాపోతున్నారు. ఆఫీస్ సమయాలలో బస్సు లేకపోవడంతో అనేక అవస్థలు పడుతున్నట్లు ప్రజలు తెలిపారు. మండల కేంద్రమే కాకుండా ఆలేరు నియోజకవర్గ కేంద్రానికి పోవాలన్న ఈ మార్గం ద్వారా సులువుగా వెళ్లే వాళ్ళమని, ఈ రూట్లో బస్సులు నడవకపోయేసరికి రాయగిరి నుండి ఆలేరుకు జనగామకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఉన్నతాధికారులు స్పందించి ఈ మార్గం గుండా రెండు మూడు బస్సులు నడిపిస్తే అధిక రాబడి ఉంటుందని ప్రజల అవసరాలకు అనుగుణంగా సౌకర్యం ఏర్పాటు చేసినట్లు అవుతుందని ప్రజలు కోరుతున్నారు.

# కొనసాగుతున్న ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాల బంద్

### -నిరాశ చెందుతున్న విద్యార్థులు, యాజమాన్యం

భువనగిరి రూరల్,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాల మేనేజ్మెంట్ అసోసియేషన్ పిలుపుమేరకు నిర్వహిస్తున్న బందు బుధవారం మూడో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మహాత్మ గాంధీ యూనివర్సిటీ ఫైనాన్స్ సెక్రటరీ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రైవేట్ డిగ్రీ కళాశాల బంద్ ప్రారంభమై నేటికి మూడు రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు ప్రభ్తువం నుండి ఎటువంటి స్పందన రాలేదని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గత మూడు సంవత్సరాలుగా రావలసిన ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్ షిప్‌లను నూరు శాతం ఇవిడుదల చేసి కళాశాల యాజమాన్యాలను, విద్యార్థులను ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వం స్పందించికపోతే కళాశాలల నిరవధిక బంద్ ఇలాగే కొనసాగుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని శ్రీ సాయి కృప డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపల్ యాకూబ్, వైస్ ప్రెసిడెంట్ వీరయ్య, శ్రీ నవభారత్ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ చిక్క ప్రభాకర్ గౌడ్, జాగృతి డిగ్రీ, పీజీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ మణిపాల్ రెడ్డి, స్టాండ్ ఫర్ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపల్ జహంగీర్ కళాశాలల గేట్లకు తాళం వేసి నిరసన వ్యక్తం చేశారు.




## యాదాద్రి భువనగిరి వార్త

# పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు తప్పనిసరిగా వేయించాలి



వలిగొండ ప్రభాతవార్త: పాడి రైతులు తమ పశువులకు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి టీకాలు వేయించి పశువులు వ్యాధి బారిన పడకుండా కాపాడుకోవాలని పశు వైద్యాధికారి డాక్టర్ రామ్మోహన్ రెడ్డి రైతులకు సూచించారు. బుధవారం స్థానిక పశు వైద్యశాలలో గాలికుంటు వ్యాధి టీకాలు కార్యక్ర ^వ ాని ౖ ప్రారంభించి మాట్లా డుతూ.. ఈ కార్యక్రమం నవంబర్ 14 వరకు కొనసాగుతుందని, ప్రతి రైతు పశువులకు గడ్డితోపాటు ఆరోగ్య పరిరక్షణకు కూడా పాటుపడి వైద్యుల సలహాలు పాటించి పశువులను సంరక్షించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ప్రవీణ్, మల్లేశం, అంజిత్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సదరం క్యాంపులో సౌకర్యాల కొరత

### -తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న దివ్యాంగులు

### -సౌకర్యాలు మెరుగుపరచాలి

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం సదరం క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా క్యాంపు సందర్శన నిమిత్తం విచ్చేసిన వినియోగదారుల సంఘం జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేష్ మీడియాతో మాట్లాడారు. జిల్లా నలుమాలల నుంచి వచ్చిన దివ్యాంగులకు, ఆసుపత్రిలో కనీసం కూర్చోవడానికి కుర్చీలు, బెంచీలు ఏర్పాటు చేయుటలో అధికారులు విఫలమయ్యారని, సగానికిపైగా దివ్యాంగులు నిలబడి క్యాంపులో పరీక్షుల చేయించుకోవాల్సి వస్తుందని ఆయన అన్నారు. ఉదయం 9 గంటలకే జిల్లా ఆసుపత్రికి చేరుకున్న దివ్యాంగులు, కూర్చోవడానికి కుర్చీలు లేక గంటల తరబడి నిలబడి డాక్టర్ల కోసం వేచి ఉండాల్సిన దుస్థితి నెలకొందని, సమయపాలన లేని జిల్లా ఆసుపత్రిలోని డ్యూటీ డాక్టర్లు ఉదయం 11 గంటలకు గానీ ఆసుపత్రికి రావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి ఇకనైనా దివ్యాంగుల హక్కుల పరిరక్షణ కోసం, సదరం క్యాంపులో కానీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# ప్రతీ రైతు పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

### -జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ వి.కృష్ణ

గుండాల ప్రభాతవార్త: మండలంలో ఉన్న రైతులందరూ తమ పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించుకోని సీజనల్ వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పశువుల ఆరోగ్యాన్నీ పరిరక్షించుకోవాలని జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ వి.కృష్ణ అన్నారు. గుండాల మండలంలోని బండకొత్తపల్లి, అనంతారం గ్రామాల్లో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టీకాలు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సుమారు 250 పశువులకు టీకాలు వేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారులు డాక్టర్ ప్రత్యూష, డాక్టర్ యాకుబ్, విఏ ప్రవీణ్, గోపాలమిత్రలలు గోవిందు, శ్రీను, కృష్ణ, నరేష్, శేఖర్, సోమశేఖర్, రైతులు పాల్గొన్నారు.

# మతోన్మాద శక్తులతో రాజ్యాంగంకు పొంచి ఉన్న ప్రమాదం

**- కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.స్కైలాబ్ బాబు**

*హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 16 ప్రభాతవార్త*



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాగానికి నేడు మతోనా ్మద శక్తుల వల్ల ప్రమాదం పొంచి ఉందని దేశ లౌకికకత్వం,సమగ్రత కాపాడటానికి ప్రతి ఒక్కరు ఐక్యంగా ఉద య్యమించాలని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.స్కైలాబ్ బాబు అన్నారు. హుజూర్‌నగర్ పట్టణంలోని యోగానందం భవన్‌లో జరిగిన కెవిపిఎస్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దేశంలో భిన్నత ్వంలో ఏకత్వం సాధించడానికి అన్ని వర్గాలు కలిసి సామాజిక చైతన్యంతో ముందుకు వెళ్లేలా రూపొందించబడ్డ రాజ్యాంగం నేడు ప్రమాదంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్ఎస్ఎస్ అ నుబంధ సంస్థగా బిజె పి ప్రభుత్వం రాజ్యాంగంను మార్చేందుకు ప్రయత్నం చేస్తుందని అన్నారు. దేశంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాలు సామాజిక ఐక్యతతో బిజెపి కుతంత్రాలను అడ్డుకోవాలని కోరారు. రాజ్యాంగంలోని 14వ నిబంధన ప్రకారం చట్టం దృష్టి ్టలో అంతా సమానమేకానీ ఆచరణలో పాలకవర్గాలు వాటిని తమకు అనుకూలంగా మలుచుకుంటూ మత విద్వేషాలను, సామాజిక వివక్షతను పెంచేందుకు ప్రయత్న ం చేస్తున్నాయన్నారు. ఒకే దేశం, ఒకే ఎన్నిక అని ప్రచారం చేసుకుంటున్న బిజెపి ప్రభుత్వం ఒకే దేశం, ఒకే కులం అని అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేవెళ్ల డిక్లరేషన్‌లో పేర్కొన్న విధంగా ఎస్సీ, ఎస్టీ అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు దళిత బంధుకు రూ.12 లక్షలు ఇవ్వాలని కోరారు. కుల గణన చేసిన తర్వాతే స్థానిక సంస్థలకు ఎన్నిక నిర్వహించాలని కోరారు. కుల, మత రహిత వివాహాలను మరింతగా ప్రోత్స హించాలని అన్నారు. ఈసమావేశంలో కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార ్యదర్శి, అధ్యక్షులు కోటా గోపి, మర్రి నాగేశ్వరరావు, నాయకులు వట్టెపు సైదులు, తుమ్మకొమ్మ యోనా, బొడ్డుపల్లి సురేష్, చడపంగు వెంకటేశ్వర్లు, దుర్గయ్య, హుస్సే న్, రేపాకుల మురళి తదితరులు పాల్గొన్నారు.

# మహా సిమెంట్స్‌కు జాతీయ స్థాయి ఉత్తమ అవార్డు

*మేళ్లచెరువు అక్టోబర్ 16 ప్రభాతవార్త*

స్థానిక మై హోం ఇండస్ట్రీయస్ మహా సిమెంట్‌కు బుధవారం ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ ఆధ్వర్యంలో హైద్రాబాద్‌లో జరిగిన ప్రపంచ నాణ్యత ప్రమాణాల దినోత్స వ కార్యక్రమాల్లో ఇండియన్ బ్యూరో ఆఫ్ స్టాండర్స్ సూచనలు, సలహాల ప్రకారం సిమెంట్ నాణ్యత ప్రమాణాలు పాటించినందుకు ఉత్తమ నాణ్యత గల సిమెంట్‌గా మై హోం మహా సిమెంట్‌కు రాష్ట్ర ఇండస్ట్రీయస్ కమీషనర్ డాక్టర్ మల్సూ ర్, ఇండియన్ బ్యూరో డైరెక్టర్ శ్రీకాంత్ చేతుల మీదుగా మై హోం సీనియర్ డిప్యూటి మేనేజర్ విజయ భాస్కర్‌రెడ్డికి అవార్డును, ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర గవర ్నర్ విష్ణుదేవ్‌వర్మతోపా టు పలువురు రాష్ట్ర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక మై హోం ప్రాంగణంలో జరిగిన సమావేశంలో ప్లాంట్ హెడ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ మహా సిమెంట్‌కు నాణ్యతలో ఉత్తమ అవార్డు రావడంలో పరిశ్రమ అధికారులు, కార్మికుల ప్రత్యేక శ్రద్ధ, కృషి




చాలా బాగుందన్నారు. ఈ సందర్భంగా పరిశ్రమ ఉ ద్యోగులను, కార్మికులను అభినందించారు. ఉద్యోగులు, కార్మికులందరికీ స్వీట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల అధికారులు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

## శ్రీగణపతిస్వామివారికి ఘనంగా సహస్రనామ అర్చనలు

*మేళ్లచెరువు అక్టోబర్ 16 ప్రభాతవార్త*



స్థానిక శ్రీఅరకల గణపతిస్వామి ఆలయంలో, శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులిం ేగ శ్రీవి ేఘ్న శ్వర ఆలయంలో, ప్రియా నగర్‌లో వేం చేసి యున్న శ్రీవిజయ గణ పతి దేవాలయంలో బుధవారం సం దర్భం గా శ్రీగణపతిస్వామివారికి సహస్ర నామ అర్చనలు, పాం పంచావ ృత అభిషేకములు, హారత ులు, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణ మూర్తిశర్మ, భానుకిరణ్‌శర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధ నుంజ యశర్మ, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్యతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొ న్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు ప్రింటర్ బహుకరణ

*నేరేడుచర్ల అక్టోబర్ 16 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000 సంవత్స రంలో 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు బుధవారం రూ.20 వేల విలువైన ప్రింటర్‌ను పాఠశాలకు బుధవారం బహుకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్.శ్రీనివాసరావు మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు,దాతల సహకారంతో పాఠశాలకు అన్ని హంగులు సమకూరుతున్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




## మూగ జీవాలకు గాలి కుంటు నివారణ టీకాలు వేయించాలి

**- పశువైద్యాధికారి రవినాయక్**

*నేరేడుచర్ల అక్టోబర్ 16 ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం మూగ జీవాలకు ఉచితంగా అందిస్తున్న గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలను తప్పనిసరిగా వేయించి వాటి ఎదుగుదలకు సహకరించాలని ఇంఛార్జ్ పశు వైద్యాధికారి రవినాయక్ అన్నారు. బుధవారం మున్సిపాల్టీ పరిధిలోని రామాపురం- నర్స య్యగూడెం గ్రామాల్లోని మూగజీవాలకు గాలి కుంటు నివార ణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం 5 ఆవులు, 185 గేదెలకు టీకాలు వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బం ది సబెరా, ఇస్మాయిల్, విజయ్, సంపత్, స్వప ్న, భాస్కర్, గోపాలమిత్రలు సైదులు, భుజంగరావు, సాయి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు మార్కెట్ డైరెక్టర్‌కు జర్నలిస్టుల సత్కారం

*రాజాపేట, అక్టోబర్ 16 ప్రభాతవార్త :*

రాజాపేట మండలం నమిల గ్రామానికి చెం దిన సిల్వేరు బాలరాజు గౌడ్ ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా నియమితులై ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం బుధవారం రాజపేట మండల జర్నలిస్టు అసోసియేషన్ చేనేత శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల జర్నలిస్టు అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పెంట రమేష్, అధ్యక్షులు ఉప్పల రమేష్, ప్రధాన కార్యదర్శి గొట్టిపాముల నర్సిం లు, కోశాధికారి కనకుంట్ల శేఖర్, ప్రెస్ ఫోటోగ్రాఫర్ బిర్రు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్




## ఘనంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు రవిచంద్రన్ జన్మదినం

*నేరేడుచర్ల అక్టోబర్ 16 ప్రభాతవార్త*



వాసవి క్లబ్ అంతర్జాతీయ అధ్యక్షుడు, వాసవియన్ గోల్డ్ స్టార్ కె సి జి ఎఫ్ రవిచంద్రన్ జన్మదిన వేడుకలను బుధవారం నేరేడుచర్లలో వాసవి వనితాక్లబ్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్రూట్ కట్ చేసి నిరుపేదకు రైస్ బ్యాగ్‌ను విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ వైస్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి, ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ అరుణకుమారి, జోన్ చైర్మన్లు కొత్త లక్ష్మణ్, వీరవెల్లి శ్రీలత, క్లబ్ అధ్యక్షులు గెల్లి లక్ష్మినం ిసింహారా వు,లక్ష్మిప్ర సన్న, ప్రధాన కార్యదర్శి జూలూరు అశోక్, కోశాధికారి తాళ్లూరి శ్రీనివాస్, వనితా క్లబ్ ప్రధాన కార్యదర్శి చెరుకు కవిత, పట్టణ మహిళ అధ్యక్షురాలు వాసంతి, మాజీ ఆర్‌ఇసి రాచకొండ శ్రీనివాసరావు, మాజీ అధ్యక్షుడు కందిబండ శ్రీనివాస్, వాసవి వనితా క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విధుల్లో చేరిన నూతన ఉపాధ్యాయులు

*నేరేడుచర్ల అక్టోబర్ 16 ప్రభాతవార్త*




నేరేడుచర ్ల మండలానికి డీఎస్‌సిలో ఉద్యోగాలు సాధించిన ముగ్గురు నూతన ఉపాధా ్యయులకు మండల విద్యాధికారి పి.సత్యనారాయణరెడ్డి పాఠశాలలకు బుధవారం కేటాయించారు. మండలంలోని శాంతినగర్, బూర్గులతండా, సోమవారం ప్రాథమిక పాఠశాలలకు కేటాయించగా విధుల్లో చేరారు. బదిలీలలో మరో 4 గురు ఉపాధ్యాయులు మండలానికి వచ్చినట్లు మండల విద్యాధికారి తెలిపారు.

## జిల్లా పరిషత్ పాఠశాలలో నీటి తొలగింపుకు దాత సహకారం

*మఠంపల్లి అక్టోబర్ 16 ప్రభాతవార్త*

మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్థలంలో నిత్యం నీరు నిల్వ ఉండి విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను గమనించి స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆదూరి కిశోర్‌రెడ్డి బుధవారం తన సొంత ఖర్చులతో జెసిబితో పాఠశాల ఆవరణలోకి నీరు వెళ్లకుండా పాఠశాల చుట్టూ కాలువ ఏర్పాటు చేసి విద్యార్థుల రాకపోకలకు ఇబ్బంది లేకుండా గూనలు వేయించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ మౌలానా, ఉపాధ్యాయులు రామకృష్ణ, సూర్యనారాయణమూర్తి ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కిశోర్‌రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు ఎటువంటి సమస్యలు తలెత్తినా తమదృష్టికి తీసుకు వస్తే వాటిని పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు.



# చదివిన బడిలోనే పాఠాలు బోధిస్తున్న బాల్య మిత్రులు

**తుంగతుర్తి 16 ప్రభాతవార్త**

వాళ్లిద్దరు బాల్య మిత్రులు అక్కడే చదివారు. అక్కడే ఆడారు పాడారు చివరకు తాము చదివిన జిల్లా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయులుగా చేరి విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో మండల కేంద్రానికి చెందిన గుజ్జ భాస్కర్ మరియు బండరామారం గ్రామానికి చెందిన ఆకారం రవికుమార్ బాల్య మిత్రులు. 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివారు. 1996 బిఎస్సీలో ఎస్‌జిటి ఉపాధ్యాయులుగా సెలెక్టై పాఠశాలలో చేరి ఉపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం భాస్కర్ స్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ సైన్స్) పదోన్నతిపై జిల్లా పరిషత్ పాఠశాలలో చేరారు. రవికుమార్ ఇటీవల పదోన్నతిలో భాగంగా (ఇంగ్లీష్) స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతిపై తుంగతుర్తిలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తావ ఙ ఇద్దరం బాల్య స్నేహితులమని ఒకే బెంచ్‌లో కూర్చునే వారమని తాము చదివిన స్కూల్లోనే ఉపాధ్యాయులుగా పనిచేయడం మా ఇద్దరికి సంతోషంగా ఉందన్నారు. చదువును తాను ఎం ప్పుడు నిర్లక్ష్యం చేయలేదని ఉపాధ్యాయులు బోధించిన పాఠాలను శ్రద్ధగా విని అనంతరం చదివే వాం మని అన్నారు. ఉపాధ్యాయులు చేసిన కృషి వల్లే తాము ఈ స్థితిలో ఉనా ్నమని అందుకు ఉపాధ్యాయులు చేసిన బోధన తామెప్పుడు మరువబోమని అన్నారు.



# బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహనీయుల విగ్రహాలకు పుష్పాభిషేకం

**తిరుమలగిరి 16 ప్రభాతవార్త**

సమగ్ర కుల గణన పక్రియను రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన సందర్భంగా బిసి సంక్షేమ సంఘం జాతీయ కమిటీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు తిరుమలగిరి పట్టణంలోని మహనీయుల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహాలకు పూలతో పుష్పాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కుల గణన చేస్తామని స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పి కామారెడ్డి బిసి డిక్లరేషన్ ప్రకటించడం జరిగిందని బిసిలోని అన్ని కులాలు ముందుకు వచ్చి కులగణన జరిగితేనే మా కులాలకు అన్ని రంగాల్లో ముందుకెళ్తారని భావించి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకరావడంలో ప్రముఖ పాత్ర పోషించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కులగణన చేయాలని చెప్పి మీరు ఇచ్చినటువంటి హామీని నెరవేర్చాలని చెప్పి పెద్ద ఎత్తున తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అనేక రకాల ఆందోళన కార్యక్రమాలతో పాటు నిర్మాణాత్మక కార్యక్రమాలు అదేవిధంగా జాతీయస్థాయిలో ఢిల్లీలోని ఏఐసిసి కార్యాలయాన్ని ముట్టడించడం రాహుల్ గాంధీ హామీ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కులగణనపై బిసి సమాజం చేస్తున్నటువంటి ఆందోళనలను చూసి పార్టీ ఇచ్చినటువంటి హామీని అమలుపరుస్తామని చెప్పి తెలంగాణ రాష్ట్రంలో కులగణన 60 రోజుల్లో పూర్తి చేయాలని చెప్పి జీవో నెంబర్ 18ని తీసుకోని వచ్చి ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ వారికి ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇది బిసిల పోరాట విజయమని అన్నారు. రాష్ట్రంలో కులగణన ప్రక్రియను ప్రారంభించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి బిసి సంక్షేమ సంఘం నుండి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం నాయకులు కొత్తగట్టు మల్లయ్య, చిత్రబోయిన హనుమంతు, మొల్కపురి శ్రీకాంత్‌గౌడ్, వంగరి బ్రహ్మం, సోమరాజు, స్వాతి సోమేష్, ముద్దంగుల యాదగిరి, కాసాని శ్యామ్ యాదవ్, మద్దూరి రాములు, దేవులపల్లి గణేష్, గూడూరు వెంకన్న, రమేష్, కిరణ్‌కుమార్, పులిమామిడి నరేష్, వీడం శ్రీనివాస్, ఎంగోజు మహేందర్, సిరిగిరి సోమరాజు తదితరులు పాల్గొన్నారు.



# మందకృష్ణను విమర్శించే స్థాయి నీది కాదు

**తిరుమలగిరి 16 ప్రభాతవార్త**

మందకృష్ణ మాదిగను విమర్శించే స్థాయి అన్నెపర్తి జ్ఞానసుందర్‌కు నీకు లేదు. తుంగతుర్తి నియోజకవర్గ రాజకీయాలకు పనికిరాని వ్యక్తివి, ఇన్నాళ్లు మాదిగల పట్ల నీకున్న నీ స్వార్థ బుద్ది కపట ప్రేమ బయటపడింది. సామాజిక న్యాయానికి వ్యతిరేకివి అని ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్‌చార్జి కందుకూరి సోమన్న మాదిగ అన్నారు. బుధవారం నాడు ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన మాల మహానాడు సమావేశానికి హాజరైన తుంగతుర్తి నియోజకవర్గానికి చెందిన జ్ఞానసుందర్ మందకృష్ణ మాదిగను వారి కుటుంబ సభ్యుల గురించి అగౌరవ పరంగా నీచమైన పరి భాషలో మాట్లాడడాన్ని ఎమ్మార్పీఎస్ తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని తెలియజేశారు. లేకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆయన అన్నారు. మాదిగలు తలుచుకుంటే నీ గతి ఏమవుతుందో ఒకసారి తెలుసుకో ఇప్పటికైనా మందకృష్ణపై వ్యాఖ్యలు వెనక్కి తీసుకుంటే బాగుంటుంది లేదంటే ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఉద్యమం మీ పైనే అని వారన్నారు.



## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

**అడ్డగూడూరు ప్రభాతవార్త:**

పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను రైతులు వేయించాలని జిల్లా పశువైద్యాధికారి వి.కృష్ణమూర్తి అన్నారు. మండల కేంద్రంలో బుధవారం గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. వచ్చే నెల 14వ తేదీ వరకు గాలికుంటు నివారణ టీకాలు వేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి అనిల్ రెడ్డి, వీఎల్‌ఏ శ్రీరాములు, విఏ ఈశ్వరయ్య, గోపాలమిత్ర బండి కొమురయ్య, రైతులు, పశు పోషకులు తదితరులు పాల్గొన్నారు.



## రాజకీయ నాయకుల జోక్యం తగదు

**అడ్డగూడూరు ప్రభాతవార్త:**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కమిటీలో రాజకీయ నాయకుల జోక్యం తగదని సీపీఎం మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్ బుధవారం ప్రకటనలో అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఆ పార్టీ కార్యకర్తలకి సంక్షేమ పథకాలు అందించారని కాంగ్రెస్ ప్రభ ుత్వంలోనైనా నిజమైన అర్హులకు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మండల వ్యాప్తంగా వర్షాలకు దెబ్బతిన్న ఇండ్లను అధికారులు గుర్తించారని వారికి మొదటి ప్రాధాన్యత కల్పించాలని సూచించారు.






## నేడు మార్కెట్‌కు సెలవు

**తిరుమలగిరి 16 ప్రభాతవార్త**

రైతు సోదరులకు, వ్యాపారస్తులకు, గుమాస్తాలకు దడువాయిలకు మరియు కార్మికులకు తెలియజేయు విషయం వాతావరణం తుఫాను హెచ్చరిక సందర్భంగా మరియు ఈరోజు మార్కెట్ యార్డుకు అత్యధికంగా ధాన్యం వచ్చినందున ధాన్యం ఎగుమతుల దృష్ట్యా వ్యాపారస్తుల కోరిక మేరకు గురువారం రోజున మార్కెట్ యార్డుకు సెలవు ప్రకటించనైనది. ఈ విషయాన్ని రైతు సోదరులకు తెలియజేయాలని మార్కెట్ కార్యదర్శి శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## మైనారిటీ గురుకుల పాఠశాల భవన యజమానిపై కేసు నమోదు

**తుంగతుర్తి 16 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో మైనార్టీ బాలుర గురుకుల పాఠశాల భవనం యజమాని పాఠశాల గేటుకు మంగళవారం తాళం వేసినందుకు అతడిపై కేసు నమోదు చేసినట్లు తుంగతుర్తి ఎస్ఐ ఏడుకొండలు తెలిపారు. బుధవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ మైనారిటీ స్కూల్ ప్రిన్సిపాల్ ఉమా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మండలంలో విధుల్లో చేరిన నూతన ఉపాధ్యాయులు

**తిరుమలగిరి 16 ప్రభాతవార్త**



డిఎస్సీ-2024లో భాగంగా తిరుమలగిరి మండలంలో ప్రాథమికస్థాయి ఎస్‌జిటిలు 25 మంది ఉపాధ్యాయులు మరియు స్కూల్ అసిస్టెంట్లు ఏడుగురు మొత్తంగా 32 మంది ఉపాధ్యాయులు మండలంలో కొత్తగా విధుల్లో చేరినట్లు మండల విద్యాధికారి శాంతయ్య తెలిపారు. వారికి బుధవారం నాడు ప్రొసిడింగ్స్ ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు.

## మంచినీటిపై సిబ్బందికి అవగాహన

**తిరుమలగిరి 16 ప్రభాతవార్త**



జాజిరెడ్డిగూడెం మరియు తిరుమలగిరి మండలంలోని మల్టీపర్పస్ సిబ్బందికి గ్రామ మంచినీటి సహాయకులు బుధవారం నాడు నాలుగు రోజుల శిక్షణ ఎంపిడిఓ కార్యాలయంలో ఇచ్చారు. ఈ శిక్షణలో హ్యాండ్ పంప్ రిపేర్, మోటార్స్ రిపేర్, పైప్‌లైన్ లీకేజీ మరియు నీటి నాణ్యత టెస్టింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ డిఈ విజయ్‌కుమార్, ఎంపిఓ భీమ్‌సింగ్, ఏఈ మహేష్, గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల సవరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### -జిల్లా కలెక్టర్ హనుమంతుకే.జెండగే

భువనగిరి ప్రభాతవార్త:

ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమం ద్వారా వచ్చే జనవరి 6వ తేదీన తుది ఓటరు జాబితా ప్రచురించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే తెలిపారు. బుధవారం మినీ మీటింగ్ హాలులో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని సమీక్షించారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ.. ఈనెల 29న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురించడం జరుగుతుందని, అందుకు సంబంధించి మార్పులు, తొలగింపులు కోసం ఈనెల 29 నుండి వచ్చే నవంబర్ 28వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. వచ్చే డిసెంబరు 24న మార్పులు తొలగింపులు దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని, వచ్చే జనవరి 6వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రచురించడం జురుగుతుందని తెలిపారు. ఓటరు జాబితాలో మార్పులు తొలగింపులు కోసం అన్ని పోలింగ్ కేంద్రాలలో తహసిల్దారు, ఆర్డిఓ కార్యాలయాలలో, ఓటరు నమోదు అధికారి కార్యాలయాలలో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, ఆన్ లైన్ ద్వారా అంతేకాకుండా ఓటర్ హెల్ప్ లైన్ యాప్‌లో దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. లెవెల్ అధికారికి అన్ని రాజకీయ పార్టీల వారు బూత్ స్థాయి ఏజెంట్లు సహకరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.



భువనగిరి, ఆలేరు నియోజకవర్గాలకు సంబంధించి తుది ఓటర్ల జాబితా ప్రచురణ అనంతరం గత సెప్టెంబర్ 20వ తేదీ నాటికి మొత్తం 12,391 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, వీటిలో 8605 ఆమోదించబడ్డాయని, 2407 దరఖాస్తులు తిరస్కరించబడ్డాయని, మిగిలిన 2377 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో బూత్ స్థాయి ఏజెంట్లను నియమించాలని, వారి వివరాలను జిల్లా ఎన్నిలక అధాఇకారి కార్యాలయానికి సమర్పించాలని ఈ సందర్భంగా వారిని కోరారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి, వివిధ పార్టీల నాయకులు బట్టు రామచంద్రయ్య, బట్టుపల్లి అనురాధ, ఆబోతుల కిరణ్ కుమార్, రత్నపురం బలరాం తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

మోటకొండూర్ ప్రభాతవార్త:

మోటకొండూరు మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంఒల బుధవారం మండల సభ్యత్వ నమోదు ఇంచార్జ్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్, జిల్లా జనరల్ సెక్రెటరీ ఉట్కూరు అశోక్ గౌడ్ పాల్గొని సభ్యత్వ నమోదు కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మోటకొండూరు మండలం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జిల్లాలో మొదటి స్థానంలో ఉండాలని, సభ్యత్వ నమోదు ద్వారా రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాలు వస్తాయని, అందుకు తగ్గట్టుగా ప్రతి కార్యకర్త పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తండ కృష్ణ గౌడ్, జిల్లా కార్యవర్గ



సభ్యులు చిర్ర రవీందర్, సీనియర్ నాయకులు పీసరి తిరుమల రెడ్డి, మండల సభ్యత్వ నమోదు ప్రముఖ మల్ల అశోక్, మండల ప్రధాన కార్యదర్శి ఆలేటి నాగరాజు, మండల యువమోర్చా అధ్యక్షులు భూమండ్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంబిల రికార్డులను సత్వరమే పూర్తి చేయాలి

### -జిల్లా కలెక్టర్ హనుమంతు కే.పెండగే

భువనగిరి ప్రభాతవార్త:

అమ్మ ఆదర్శ పాఠశాలల ఎంబి రికార్డు నమోదు పనులు, భూముల లే అవుట్ క్రమబద్ధీకరణ, పై మండల అభివృద్ధి అధికారులతో జిల్లా కలెక్టరన హనుమంతు కే.జెండగే సమీక్షా నిర్వహించారు. బుధవారం వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్‌తో కలిసి సమీక్షించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కింద పూర్తి అయిన పనులకు సంబంధించిన ఎంబి రికార్డులు వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భూముల లే అవుట్ క్రమబద్ధీకరణ సర్వే ప్రక్రియ ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను సక్రమంగా పరిశీలించాలని అన్నారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా ఎల్ఆర్ఎస్ ప్రక్రియ పారదర్శకంగా



వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా కార్యనిర్వాహక ప్రణాళిక అధికారి శోభా రాణి, వివిధ మండలాల మండల అభివృద్ధి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల మరమ్మతులకు నిధులు కేటాయించాలి

గుండాల ప్రభాతవార్త:

గుంతలమయంగా మారిన బీటీ రోడ్లకు మరమ్మత్తులు చేసి మట్టి రోడ్లకుడాంబర్ వేయాలని సీపీఎం గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సీతారాంపురం సీపీఎం గ్రామశాఖ సమావేశం కొలిచెలిమ అబ్బయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మద్దెపురం రాజు మాట్లాడుతూ.. గుండాల నుండి నూనెగూడెం మీదుగా ఎస్‌జె రోడ్డు వరకు, గుండాల నుండి గంగాపురం మీదుగా ఎస్‌జె రోడ్డు వరకు రోడ్లన్ని గుంతలమయంగా మారడం వల్ల ప్రతినిత్యం ఆర్టీసీ బస్సుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులతో పాటు ద్విచక్ర వాహనాలు, ఆటో ప్రయాణికులు ఆయా గ్రామాల, రైతులు, వ్యవసాయ కూలీలు, మహిళలు, విద్యార్థులు దారిలో ప్రయాణించడానికి నరకయాతన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్ల కక్కుర్తి, అధికారుల అలసత్వం వల్ల గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన రోడ్లు కొద్ది కాలానికే ధ్వంసం అయ్యాయని విమర్శించారు. సీతారాంపురం క్రాస్ రోడ్ నుండి మరిపడగ వరకు, సీతారాంపురం నుంచి వయా వెల్మజాల మీదుగా కొమ్మాయిపల్లి వెళ్లే రోడ్డు, గుండాల నుండి వస్తాకొండూరు, గంగాపురం నుండి మరిపడిగ, రామారం నుండి అంబాల వరకు, జామ చెట్ల బావి క్రాస్ రోడ్ నుంచి తుర్కలశాపురం వెళ్లే రోడ్లను పక్కబిటి రోడ్లుగా మార్చేందుకు తగినన్ని నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం వమిళలకు కల్పిస్తున్న ఉచిత బస్సు సౌకర్యం వల్ల పెరిగిన రద్దీని దృష్టిలో ఉంచుకొని అదనపు బస్సుల సంఖ్యను పెంచి రవాణా సౌకర్యాలను మెరుగుపరచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పార్టీ మండల కమిటీ సభ్యులు పోతరబోయిన సత్యనారాయణ, నోములు సంపత్, మదన్మోహన్, వేణు, రాజు పాల్గొన్నారు.



# ప్రజలకు సురక్షితమైన నీటిని సరఫరా చేయాలి

### -జడ్పీ సీఈవో శోభారాణి

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



పట్టణంలోని మండల పరిషత్ కార్యాంయలో బుధవారం మండలంలోని అన్ని గ్రామపంచాయతీల వాటర్ మెన్‌లకు మంచినీటి సహాయకులుగా గుర్తించి వారికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ సీఈవో శోభారాణి మాట్లాడుతూ.. మంచినీటి సహాయకులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని, శిక్షణ ద్వారా వారి వృత్తి నైపుణ్యము పెంపొందించుకొని గ్రామాల్లో మంచినీటి సరఫరాకు సంబంధించి ఎలాంటి అంతరాయం లేకుండా ప్రజలకు నాణ్యమైన, సురక్షితమైన మంచినీటి సరఫరా చేయుటకు ఈ శిక్షణ దోహదపడుతుందని తెలిపారు. ఇటి కార్యక్రమంఒల జిల్లా పరిషత్తు ఉద్యోగులు కరుణాకర్, ఎగ్జిగక్యూటివ్ ఇంజినీర్ గుండురావు, సహాయక ఇంజనీర్, మండల అభివృద్ధి అధికారి, పంచాయతీ అధికారి, వివిధ గ్రామాల మంచినీటి సహాకులు పాల్గొన్నారు.

# డివిజనల్ ఇంజనీర్‌గా సంఘం వెంకటేశ్వర్లు

### -ఘనంగా సన్మానించిన ర్రాష కాంట్రాక్ట్ అసోసియేషన్ అధ్యక్షులు

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

భువనగిరి డివిజన్ టీజీఎస్పీ డీసీఎల్(ఆపరేషన్) డివిజనల్ ఇంజనీర్ సంఘం వెంకటేశ్వర్లు బుధవారం నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ



సందర్భంగా టీజీ ఎస్పీడీసీఎల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, సభ్యులు, భువనగిరి డివిజన్ కాంట్రాక్టర్లు వారిని ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. గతంలో ఈ జిల్లాలో, డివిజన్‌లో అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్‌గా విధులు నిర్వహించినట్లువంటి అనుభవం ఉన్న వ్యక్తి అయినందున వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీజీఎస్పీడీసీఎల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పారునంది భాస్కర్, పెరుమాండ్ల స్వామి, శ్రీకాంత్, ఉమేష్ గుప్తా, గుండాల నరసింహ, గుండు శీను, బీబీనగర్ మల్లేష్, బొమ్మల రామారం గోపాల్, పటేల్ గూడెం, రమేష్, ఐలయ్య, ఆత్మకూరు రాజు, రమాకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బండి రాజుల శంకర్‌కు మహాత్మా గాంధీ గ్లోబల్ పీస్ అవార్డు ఎంపిక

ఆలేరు ప్రభాతవార్త:



ఆలేరు పట్టణంలోని శ్రీ రామకృష్ణ విద్యాలయం వ్యవహార్త, ప్రధానాచార్యులు బండిరాజుల శంకర్‌ను మహాత్మా గాంధీ గ్లోబల్ పీస్ అవార్డు-2024కు ఎంపిక చేసినట్లు తెలంగాణ సిటిజెన్స్ కౌన్సిల్ అధ్యక్షులు డాక్టర్ ఎం.రాజ్‌నారాయణ్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి సంవత్సరం కౌన్సిల్ ఆధ్వర్యంలోని సెలెక్షన్ కమిటీ విద్యారంగంలో సేవ చేస్తున్న విద్యావేత్తలను ఎంపిక చేసి ఈ అవార్డు ప్రధానం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సంవత్సరం యాదాద్రి భువనగిరి జిల్లా నుండి నాలుగు దశాబ్దాలుగా విద్యారంగంలో అలుపెరుగని సేవలు అందిస్తున్న బండిరాజుల శంకర్‌ను ఎంపిక చేయడం ఆనందంగా ఉందని ఆయన అన్నారు. 22.10.2024 మంగళవారం హైదరాబాద్ సరస్వతి పరిషత్తులో జరగనున్న మహాత్మాగాంధీ జయంతి ముగింపు ఉత్సవాలలో ప్రముఖుల చేతుల మీదుగా ఈ అవార్డు ప్రధానం జరుగుతుందని డాక్టర్ రాజ్ నారాయణ్ చెప్పారు.

# ప్రజా చైతన్యానికి దిక్సూచి ప్రజా నాట్య మండలి

## - సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు

హుజూర్‌నగర్‌రూరల్ అక్టోబర్ 16 (ప్రభాతవార్త)

ప్రజా చైతన్యానికి దిక్సూచి ప్రజా నాట్య మండలి అని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో జరిగిన తెలంగాణ ప్రజా నాట్యమండలి జిల్లా కమిటి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దేశంలో ప్రతి సామాన్యుని సమస్యను కళల రూ పంలో ప్రభుత్వాల దృష్టికి తీసుకు వెళ్లడంలో ప్రజా నాట్యమండలి ముందు నిలిచిందన్నారు. నాడు బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా, తెలంగాణలో నిజాం అరాచ కాలను, దుశ్చర్యలను గ్రామీణ ప్రాంత ప్రజలకు నాటకాల రూపంలో తెలియజేసి వారిలో చైతన్యం నింపి పోరాటాలకు సిద్ధం చేసిన చరిత్ర ప్రజా నాట్యమండలిదే అన్నారు. నిజాం పాలనలో ప్రజా నాట్యమండలి నిషేధించారని తిరిగి 1974లో నిషేదం ఎత్తివేయడం జరిగిందన్నారు. నాటినుంచి నేటి వరకు ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజా



నాట్యమండలి కుల మతాలకతీతంగా పని చేస్తూ ముందుకు సాగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రజానాట్యమండలి అధ్యక్షు లు దొంతగాని సత్యనారాయణ, సిపిఐ రాష్ట్ర కమిటి సభ్యులు ఎల్లావుల రాములు, ధూళిపాల ధనుంజయనాయుడు, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, దేవరం మల్లీశ్వరి, గోపనబోయిన వెంకటేశ్వర్లు, గోవిందు, ఈసం రాములు, భద్రాచలం తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

## - మంత్రులు తమ్మల నాగేశ్వర్‌రావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

పెద్దవూర, అక్టోబర్ 16 (ప్రభాతవార్త):

మండలంలోని పెద్దగూడెం స్టేజీ నుండి అన్నారం వరకు రూ.11కోట్లు, వెలమగూడెం నుండి చేపూర్ వరకు రూ.25కోట్లు డబుల్ రోడ్డు పనులకు బుధవారం మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంతాల రోడ్లను అధ్వానంగా తయారు చేశారని కనీసం ద్విచక్ర వాహనం వెళ్లాలంటే రోడ్లపై గుంతలు ఏర్పడటంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. తమ ప్రభుత్వ అధికారంలోకి రానాగే గ్రామీణ రహదారుల అభివృద్ధికి పెద్దపీట వేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ హోంమంత్రి కుందూరు జానారెడ్డి, ఎంపీ రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి, మాజీ జడ్పీవైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, అబ్బిడి కృష్ణారెడ్డి, మిర్యాలగూడ



అదనపు కలెక్టర్ అమిత్, నారాయణ, గడ్డంపల్లి వినయ్‌రెడ్డి, ధర్మారెడ్డి, పబ్బు గిరి, ఎస్‌ఈ సత్యనారాయణ, డిఈ శ్రీనివాస్, తహసీల్దార్ సరోజ, ఎంపీడీవో ఉమాదేవి, దండ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు

## అక్టోబర్ 21 నుండి 31 వరకు నిర్వహణఫ్లాగ్‌డే కార్యక్రమాలువిద్యార్థులు, యువతకు పోటీలు

## ఎస్పీసన్ ప్రీత్ సింగ్

ప్రభాతవార్త, సూర్యాపేట :

విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన ధైర్యవంతులైన పోలీసులను స్మరించుకుంటూ అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల దినోత్సవం పోలీస్ ఫ్లాగ్‌డే జరుపుకుంటున్నాము అని జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపినారు. సమాజ రక్షణలో అమరులైన పోలీసులను స్మరిస్తూ ఈ నెల 21 వ తేదీ నుండి 31వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా పోలీస్ ఫ్లాగ్ డే కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. యువత, విద్యార్థులు బాగమై అమర పోలీసులకు నివాళి ఘటించాలి అన్నారు. పోలీస్ విధులు, టెక్నాలజీ ఉపయోగం పై పోలీస్ ఓపెన్ హౌజ్ కార్యక్రమం నిర్వహిస్తాం, అత్యవసర సమయంలో బాధితులకు అందించడానికి రక్తదాన శిబిరం నిర్వహించి రక్తం సేకరిస్తాము, అమర వీరుల కుటుంబాల సందర్శన, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తారు. అమర పోలీసులను స్మరిస్తూ క్యాండిల్ ర్యాలీ, సైకిల్ ర్యాలీ నిర్వహిస్తాం, పోలీసు ప్రతిభ తెలిపే లఘు చిత్రాల పోటీలు, ఫోటోగ్రఫీ పోటీలు ఉంటాయని అన్నారు. సినిమా థియేటర్స్ నందు పోలీసు ప్రతిభను తెలిపే చిత్రాలప్రదర్శన ఉంటుంది అని ఎస్పీ పేర్కొన్నారు. తెలుగు, ఉర్దూ, ఇంగ్లీష్ భాషల్లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు ఉంటాయి మొదటి విభాగంలో 12వ తరగతి విద్యార్థుల వరకు విచక్షణతో కూడిన మొబైల్ ఫోన్ వాడకం అనే అంశంపై, రెండోవ విభాగంలో డిగ్రీ ఆపై విద్యార్థులకు తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో నా పాత్ర అనే అంశాలపై వ్యాసం రాయాలి. ఈ వ్యా సరచన పోటీల్లో పాల్గొనవలని నదిగా కోరుతున్నాము. రెండు విభాగాల్లో ఎంపిక చేసిన ఉత్తమ మూడు వ్యాసాలకు బహుమతి ప్రదానం చేస్తాము మరియు ఆ వ్యాసాలను సంబంధిత జిల్లా పోలీసు అధికారిక సోషల్ మీడియా పేజీలలో పోస్ట్ చేయటం జరుగుతుంది.



జిల్లా స్థాయిలో ఉత్తమ మూడు వ్యాసాలను ఎంపిక చేసి రాష్ట్ర స్థాయి పోటీలకు పంపడం జరుగుతుంది అన్నారు.

### లఘు చిత్రాలు, ఫోటోల పోటీలు :

పోలీస్ త్యాగాలు, పోలీసు విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా ఉండే తక్కువ నిడివి గల షార్ట్ ఫిల్మ్స్, రీసెంట్ ఫోటోలు, ఆర్టికల్‌లపై కాంపిటీషన్ నిర్వహిస్తున్నాము. ఆసక్తిగల వారు వారి వద్ద ఉన్న షార్ట్ ఫిలిమ్స్, పోలీసు ప్రతిభ తెలిపే రీసెంట్ ఫోటోస్, న్యూస్ ఆర్టికల్స్ ను జిల్లా పోలీసు కార్యాలయం నందు పోలీసు ప్రజల సంబంధాల అధికారికి ఈ నెల 27వ తేదీలోగా అందించాలి వివరాలకు 7013923377ను సంప్రదించవచ్చు. పోలీసు సిబ్బందికి రెండు విభాగాల్లో వ్యాసరచన పోటీలు ఉంటాయి అన్నారు.

## మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు

రాజాపేట, అక్టోబర్ 16 (ప్రభాతవార్త :

మాజీ మంత్రి మోత్కులపల్లి నర్సింహులు బుధవారం రాజపేట మండలానికి విచ్చేశారు. కల్వపల్లి గ్రామ మాజీ సర్పంచ్ గుంటి కమలమ్మ ఇటీవల మృతి చెందగా కుటుంబాన్ని పరామర్శించారు. పారుపల్లి గ్రామానికి చెందిన కడారు బాలయ్య మనుమడి జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. మాజీ మంత్రి మోత్కుపల్లి వెంట ముకుందారెడ్డి, మోత్కుపల్లి ప్రవీణ్‌కుమార్, జిల్లా భిక్షపతిగౌడ్, తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్య దర్శి జూకంటి ప్రవీణ్ కుమార్, సీనియర్ జర్నలిస్టులు వీర మహిపాలక్, యూసుఫ్ తదితరులున్నారు.



# ఘనంగా నృసింహుని నిత్య కల్యాణం

మఠంపల్లి అక్టోబర్ 16 (ప్రభాతవార్త)



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వంద లాదిమంది భక్తుల నడుమ అర్చకులు శా స్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యని ర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మ నాభా చార్యులు, బదరీనారాయణాచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచా ర్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పార్టీ కార్యకర్తలపై దాడులకు పాల్పడితే సహించేది లేదు

## ఎమ్మెల్యే బిఎల్‌ఆర్

మిర్యాలగూడ, అక్టోబర్ 16 (ప్రభాతవార్త)



కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై దాడులకు పాల్పడితే సహించేది లేదని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌ఆర్) అన్నారు. దామరచర్ల మండలం పుట్టలగడ్డతండాలో ప్రత్యర్థుల దాడిలో గాయపడి పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రూపావత్ హరిప్రసాద్‌నాయక్‌ను బుధవారం ఎమ్మెల్యే పరామర్శించారు. అనంతరం దాడి జరిగిన వివరాలను అడిగి తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో రాజకీయంగా ఎదుగుతున్నహరిప్రసాద్‌నాయక్‌పై టిఆర్ఎస్ పార్టీకి చెందిన వారు రాళ్లతో దాడి చేయడంపై తీవ్రంగా ఖండించారు. చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలనిపోలీసులను కోరారు. ఆయన వెంట జిల్లా కాంగ్రెస్ నాయకులు కొర్ర నాగునాయక్, బాలునాయక్, రవితే జనాయక్, రూపావత్ భాష్యానాయక్‌లున్నారు.

## లక్కీడ్రాలో గెలుపొందిన వారికి స్కూటర్ అందజేసిన ఎస్ఐ

రాజాపేట, అక్టోబర్ 16 (ప్రభాతవార్త :

రాజాపేట మండల కేంద్రంలో రాక్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దేవిశ్రీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన లక్కీ డ్రాలో గెలుపొందిన మధిర,బంటుగూడెంకు చెందిన కర్రె మాన్సిత్‌కు గెలుపొందిన స్కూటర్ బహుమతిని ఎస్ఐ నాగుల ఉపేందర్ యాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా రాక్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు, కంకణధారణ భక్తులు ఎస్ఐని సత్కరించారు.అనంతరం దుర్గామాత నిమజ్జన శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజపేట ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

